## విలేకరులు కావలెను

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



## టీవీ రిపోర్టర్లు కావలెను

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | బుధవారం 19-02-2025 | సంపుటి : 11 | సంచిక : 41 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# వాయిదా పడనున్న కేబినెట్ భేటీ !




అమరావతి, ఫిబ్రవరి 18: చంద్రబాబు సారథ్యంలో సమావేశం కానున్న కేబినెట్ భేటీ వాయిదా పడే అవకాశముందని తెలుస్తోంది. గురువారం అంటే.. పిబ్రవరి 20వ తేదీ ఉదయం 11.00 గంటలకు అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది. అయితే అదే రోజు.. న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది.ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, పలువురు కేంద్రమంత్రులతోపాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు. ఆ క్రమంలో ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు సైతం హాజరయ్యే అవకాశముందని సమాచారం. ఈ నేపథ్యంలో కేబినెట్ సమావేశం వాయిదా పడే అవకాశముందని ఓ చర్చ నడుస్తోంది. అయితే ఈ అంశంపై ఇంకా అధికారిక ప్రకటన ప్రభుత్వం నుంచి వెలువడ లేదు.70 అసెంబ్లీ స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5 వ తేదీన ఒకే విడతలో జరిగాయి. ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 8వ తేదీన వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో దేశ రాజధాని ఢిల్లీ ఓటరు.. బీజేపీకి పట్టం కట్టారు. దీంతో ఆ పార్టీకి 48 అసెంబ్లీ స్థానాలను గెలుచుకొంది. ఇక ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కేవలం 22 స్థానాలకు పరిమితమైంది.అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం వరుసగా మూడోసారి సైతం ఖాతా తెరువలేదు. వరుసగా రెండు సార్లు అధికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ పాలనకు ఈ ఎన్నికల్లో బీజేపీ అధికారం చేపట్టనుండడం ద్వారా చరమ గీతం పాడినట్లు అయింది.మరోవైపు.. బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా పర్వేష్ వర్మను ఎంపిక చేయనున్నారనే ఓ ప్రచారం సైతం వాడి వేడిగా సాగుతోంది. ఎందుకంటే. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్‌పై బీజేపీ అభ్యర్థిగా ఆయన గెలుపొందారు. అదీకాక..ఢిల్లీ మాజీ సీఎం సాహెచ్ సింగ్ వర్మ కుమారుడు కూడా కావడం.. ఆయనకు కలిసి వచ్చే అంశమని ఓ ప్రచారం సాగుతోంది.దాదాపు మూడు దశాబ్దాల అనంతరం ఢిల్లీలో బీజేపీ పాలన పగ్గాలు అందుకోవడంతో.. ఆ పార్టీ శ్రేణుల్లో ఊపు ఉత్సాహం కొత్త పుంతలు తొక్కుతోంది. అలాంటి వేళ పార్టీలోని అతిరథుల సమక్షంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగాలని పార్టీ అగ్రనేతలు భావించారు. అందులోభాగంగా ప్రధాని మోదీ విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని బీజేపీలోని అగ్రనాయకత్వం నిర్ణయించింది. దీంతో ఫిబ్రవరి 20వ తేదీన సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు.

# కుంభమేళాలో పవన్ దంపతుల పుణ్యస్నానం

### తర్పణాలు వదిలి వస్త్రదానం చేసిన పవన్

### కుంభమేళాకు రావడం అదృష్టమని వ్యాఖ్య

ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి18: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సమేతంగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో పర్యటించారు. మహా కుంభమేళాలో పాల్గొన్న ఆయన కుటుంబ సభ్యులతో కలిసి త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులిచ్చారు. ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న కుంభమేళాకు సామాన్యభక్తులతో పాటు ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కుమారుడు అకీర నందన్ కూడా తండ్రి వెంటే ఉన్నాడు. ప్రయాగ్ రాజ్ మహకుంభమేళాలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దంపతులు పుణ్యస్నానం చేశారు. ఈ సందర్భంగా గంగానదికి పవన్ కళ్యాణ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు కుంకుమ,



పువ్వులు సమర్పించి పవన్ కళ్యాణ్ దంపతులు హారతి ఇచ్చారు. పితృదేవతలకు తర్పణాలు వదిలి, బ్రాహ్మణులకు వస్త్ర దానం చేశారు. ఇది మనందరికీ గొప్ప అవకాశం అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. మనం భాష లేదా సంస్కృతి విషయంలో భిన్నంగా ఉండవచ్చు, కానీ ఒక మతంగా, మనం అంతా ఒక్కటే. మహా కుంభమేళాను నిర్వహించినందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు. ఇక్కడికి రావాలనేది చాలా దశాబ్దాలుగా నాకున్న అతిపెద్ద కోరిక. ఈరోజు, నాకు ఇక్కడికి వచ్చే అవకాశం వచ్చిందని ఆయన అన్నారు.మహా కుంభమేళాలో భక్తుల ప్రవాహం ఏమాత్రం తగ్గడం లేదు. సోమవారం నాడు కూడా దాదాపు 1.35 కోట్ల మంది స్నానాలు చేశారు. ఇప్పటివరకు 54.31 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. మహా కుంభమేళా నుండి భక్తులను వారి గమ్యస్థానాలకు చేర్చడానికి రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. మరోవైపు, మహా కుంభమేళా మీదుగా ప్రతి గంటకు 8 కి పైగా విమానాలు ఎగురుతున్నాయి. ఈ క్రమంలో విమానయాన సంస్థలు తమ ప్రయాణీకులకు ఏరియల్ వ్యూ ఎక్స్ పీరియన్స్ ఇస్తున్నాయి.

# విద్యారంగంలో సమూల మార్పులకు యోచన

### స్కిల్స్ పెంచేలా పాఠ్యాంశాల్లో మార్పులు

### సింఘానియా స్కూల్స్‌తో ఒప్పందంలో మంత్రి లోకేశ్



అమరావతి,ఫిబ్రవరి18:విద్యార్థుల్లో స్కిల్స్ పెంచేలా విద్యావిధానంలో మార్పులకు కృషి చేస్తున్నామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అందుకు అనుగుణంగా మార్పులు చేస్తున్నామని అన్నారు. ఏపీలో విద్యారంగాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు అమలు చేస్తోన్న మూస పద్ధతులకు స్వస్తి చెప్పి సృజనాత్మకత పెంపొందించేలా కేజీ టు పీజీ విద్య కరిక్యులమ్‌లో సమూల మార్పులు తెస్తున్నామన్నారు. కళాశాల నుంచి బయటకు వచ్చే విద్యార్థికి వెనువెంటనే ఉద్యోగం లభించేలా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. జాతీయ విద్యావిధానం లక్ష్యసాధనలో భాగంగా రాష్ట్రంలో విద్యానైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు సులోచనాదేవి సింఘానియా స్కూల్ ట్రస్ట్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఏపీ ప్రభుత్వంతో సింఘానియా గ్రూప్, ఏపీ ప్రభుత్వ ప్రతినిధుల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. తిరుపతి జిల్లాలోని 14 పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు, నాణ్యత, ఉపాధ్యాయ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణతో పాటు జాతీయ విద్యావిధానంతో సమాంతరంగా సాంకేతికత అనుసంధానం వంటి అంశాల్లో విద్యా నైపుణ్యాన్ని తీసుకురావడం ద్వారా పాఠశాలల నిర్వహణలో మార్పులు తేవాలని నిర్ణయించారు. ఐదేళ్ల వ్యవధిలో అమలుచేసే ఈ కార్యక్రమం ద్వారా లక్ష మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందనుంది. ఆ తర్వాత అమరావతి, విశాఖపట్నం, కాకినాడకు కూడా ట్రస్ట్ సేవలను విస్తరించ నున్నారు. విద్యార్థులను ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యవంతంగా తయారు చేయడమే లక్ష్యమని సింఘానియా గ్రూప్ చైర్మన్ తెలిపారు. విద్యార్థులకు మరింత ప్రభావవంతమైన, ఆకర్షణీయమైన అభ్యసన విధానాల్లో బోధన చేసేందుకు వీలుగా ఉపాధ్యాయుల సామర్థ్యాలను బలోపేతం చేసేందుకు విజయవాడ, వైజాగ్, అమరావతిలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. పాఠ్యాంశాల్లో సాంకేతికతను మెరుగుపరచడం, ఆంగ్లంలో విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలను బలోపేతం చేయడం ద్వారా విద్య నాణ్యతను పెంచడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# కేంద్ర ఎన్నికల ప్రధానాధికారిగా జ్ఞానేశ్ కుమార్

### అర్ధరాత్రి దాటిన తరవాత రాష్ట్రపతి ఉత్తర్వులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి18: భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ సిఇసిగా



జ్ఞానేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి పొద్దుపోయిన తరువాత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆయనతో పాటు ఎన్నికల కమిషనర్‌గా వివేక్‌జోషిని నియమించారు. అంతకుముందు నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకానికి సంబంధించి ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరిగింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోకసభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా నూతన కమిటీ నియామకం చేస్తున్నదని, సుప్రీంకోర్టులో తీర్పు వచ్చే వరకు ఓపిక పట్టాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. అయినప్పటికీ నూతన సిఇసిగా జ్ఞానేష్ కుమార్ నియామకానికే కేంద్రం మొగ్గుచూపింది. 2029 జనవరి 26 వరకూ ఆయన సిఇసిగా కొనసాగనున్నారు.

# కొత్త సిఇసి నియామకంపై అర్ధరాత్రి నిర్ణయం అవమానకరం



న్యూఢిల్లీ : ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) ఎంపిక ప్రక్రియను సుప్రీం కోర్టులో సవాల్ చేసినప్పుడు కొత్త సిఇసి ఎంపికపై అర్ధరాత్రి నిర్ణయం తీసుకోవడం ప్రధానికి, హోమ్ శాఖ మంత్రికి 'అవమానకరం, అమర్యాదకరం' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ మంగళవారం ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని ఎంపిక కమిటీ సమావేశమైన కొన్ని గంటల తరువాత సోమవారం రాత్రి మాజీ ఐఎఎస్ అధికారి జ్ఞానేశ్ కుమార్‌ను కొత్త సిఇసిగా ప్రభుత్వం నియమించింది. హర్యానా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వివేక్ జోషిని ఎన్నికల కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ విషయమై సుప్రీం కోర్టు విచారణ జరుపుతున్న దృష్ట్యా సమావేశాన్ని వాయిదా వేయవలసిందిగా ప్రభుత్వాన్ని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కోరారు. రాహుల్ గాంధీ కమిటీకి ఒక అసమ్మతి పత్రాన్ని అందజేశారు.కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా కూడా కమిటీలో ఒక సభ్యుడు. 'తదుపరి ఎన్నికల కమిషనర్ ఎంపిక నిమిత్తం కమిటీ సమావేశంలో నేను ప్రధానికి, హోమ్ శాఖ మంత్రికి ఒక అసమ్మతి పత్రం అందజేశాను. కార్యనిర్వాహక వర్గ జోక్యం లేని స్వతంత్ర ఎన్నికల కమిషన్‌కు సంబంధించి అత్యంత మౌలిక అంశం ఏమిటంటే ఎన్నికల కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎంపిక ప్రక్రియ' అని ఆ పత్రంలో రాశాను' అని రాహుల్ గాంధీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. 'సుప్రీం కోర్టు ఉత్తర్వును ఉల్లంఘించడం, కమిటీలో నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)ని తొలగించడం ద్వారా మోడీ ప్రభుత్వం మన ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై కోట్లాది మంది వోటర్ల ఆందోళనలను తీవ్రతరం చేసింది' అని రాహుల్ గాంధీ తన పోస్ట్‌లో అసమ్మతి పత్రాన్ని పంచుకుంటూ వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకునిగా తన కర్తవ్యం బాబా సాహెబ్ అంబేద్కర్, దేశ వ్యవస్థాపక నేతల ఆశయాలను పరిరక్షించడం, ప్రభుత్వాన్ని జవాబుదారీ చేయడం అని ఆయన పేర్కొన్నారు. 'అసలు కమిటీ కూర్పు, ఎంపిక ప్రక్రియను సుప్రీం కోర్టులో సవాల్ చేస్తున్నప్పుడు, 48 గంటలలోపే విచారణ జరగనున్నందున కొత్త సిఇసి ఎంపికపై అర్ధరాత్రి నిర్ణయం తీసుకోవడం ప్రధానికి, హోమ్ శాఖ మంత్రికి అవమానకరం, అమర్యాదకరం' అని కూడా రాహుల్ వ్యాఖ్యానించారు.

# అబద్దాలు చెప్పడంలో జగన్‌కు డాక్టరేట్

### టిడిపి కార్యాలయంపై దాడి చేసి అబద్దాలా?

### కౌంటర్ అటాక్ చేస్తూ ఎక్స్ వేదికగా లోకేశ్ పోస్ట్

అమరావతి,ఫిబ్రవరి18: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అబద్దాలు చెప్పడంలో పిహెచ్‌డి చేసినట్లు ఉన్నారని మంత్రి నారా లోకేష్ ఎదురుదాడితో వ్యాఖ్యలు చేశారు. అబద్దాలకు కూడా ఓ హద్దు ఉందని ఎక్స్ వేదికగా ఖండించారు. విజయవాడ జైలులో ఉన్న వల్లభనేని వంశీని పరామర్శించిన తర్వాత జగన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం, టీడీపీపై విమర్శలు చేశారు.. వంశీపై తప్పుడు కేసులు పెట్టారని జగన్ వ్యాఖ్యానించారు.. ఇక, జగన్ వ్యాఖ్యలపై సోషల్ మీడియా వేదికగా.. గతంలో గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి దృశ్యాలను కలిపి వీడియో షేర్ చేసిన లోకేష్.. 'నిజం చెబితే తల వెయ్యి ముక్కలు అవుతుందనే శాపం మీకేమైనా ఉందా జగన్ రెడ్డి గారు' అంటూ ఎద్దేవా చేశారు..

# ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం

### మంత్రి తనిఖీల్లో బయటపడ్డ వైనం

### మంత్రి ఆదేశాలతో 9మంది సస్పెన్షన్

రాజమహేంద్రవరం,ఫిబ్రవరి18: నగరంలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో నిర్లక్ష్యంగా విధులు నిర్వహించిన సిబ్బందిపై రాష్ట్ర బీమా వైద్య సేవల సంచాలకులు చర్యలు చేపట్టారు. కొందరు వైద్యులు, సిబ్బంది విధులు నిర్వహించకుండా సంతకాలు చేసి వెళ్లిపోవడాన్ని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ఆకస్మిక తనిఖీ సమయంలో గుర్తించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. దీంతో మంగళవారం ఐదుగురు వైద్యులు, నలుగురు కార్యాలయ సిబ్బందిని సస్పెండ్ చేశారు. మంత్రి సుభాష్ సోమవారం ఆసుపత్రిని తనిఖీ చేసిన సమయంలో ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్‌తోపాటు మరో ముగ్గురు డ్యూటీ డాక్టర్లు విధుల్లో లేరు. వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రి నుంచే బీమా వైద్య సేవల సంచాలకులు ఆంజనేయులుతో ఫోన్‌లో మాట్లాడి అక్కడి పరిస్థితిని వివరించారు. ఆసుపత్రి వైద్యులు కొందరు విధులకు డుమ్మాకొట్టి ప్రైవేటు ప్రాక్టీసులు చేసుకుంటున్నారనే ఫిర్యాదులు వస్తుండటంతో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఇక్కడి వైద్య సేవల తీరుపై నవంబరులో కార్మిక సంఘాల నాయకులు, ఈఎస్ఐ చందాదారులు ఆందోళన చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు రాకపోవడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఇవాళ ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈఎస్ఐ బీమా చందాదారులు, వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని, రోగుల సంరక్షణలో ఏదైనా నిర్లక్ష్యం లేదా క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించబోమని ఈ సందర్భంగా బీమా వైద్య సేవల డైరెక్టరు ఓ ప్రకటనలో హెచ్చరించారు. రాజమహేంద్రవరం వైద్యులు, సిబ్బందిపై విధి నిర్వహణ విషయంలో విచారణ జరుగుతోందని, సమగ్ర నివేదిక ఆధారంగా మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 2 లక్షల రైతు రుణమాఫీ అయిందా: కెటిఆర్

హైదరాబాద్: చారాణా కూడా రైతు రుణమాఫీ కాలేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండి పడ్డారు.



రేవంత్ నిజాయితీ గల మోసగాడని కెటిఆర్ అన్నారు. ఆమనగల్ లో బిఆర్ఎస్ రైతు దీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కెటిఆర్ మాట్లాడారు. రూ. 2 లక్షల రైతు రుణమాఫీ ఎవరికైనా అయిందా?నని ప్రశ్నించారు. 35 సార్లు ఢిల్లీ పోయినా 35 పైసలు కూడా తేలేదని విమర్శలు గుప్పించారు. ఫోర్త్ సిటీ, ఎఐ సిటి, ఫ్యూచర్ సిటి పేరుతో డ్రామాలు చేస్తున్నారని కెటిఆర్ పేర్కొన్నారు.


# సంపాదకీయం

బుధవారం 19-02-2025

## ఆర్టిఫిషియల్ సన్ సాధ్యమేనా

టెక్నాలజీ పరంగా భారత్ అగ్రదేశాలకు పోటీగా నిలబడింది. అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఇప్పుడు ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ క్రమంలోనే, అంతర్జాతీయ సహకార కార్యక్రమాల్లో భారత్ భాగస్వామ్యం కోసం అగ్రదేశాలన్నీ ఎదురుచూస్తున్నాయి. అందుకే, అమెరికాలో కొత్త ప్రెసిడెంట్ వచ్చీరాగానే భారత్ ప్రధాని నరేంద్ర మోడీకి ఆహ్వానం పలికారు. అమెరికా కొత్తఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇన్విటేషన్‌తో.. అమెరికా వయా ఫ్రాన్స్ ప్రయాణాన్ని షెడ్యూల్ చేసుకున్న భారత్ ప్రధాని? ఫ్రాన్స్‌లోఒకచారిత్రకకార్యక్రమాన్ని కూడా సందర్శించారు. అదే ఇప్పుడు దేశవ్యాప్తంగా కీలకమైన అంశాన్ని చర్చకు పెట్టింది. ఈ జర్నీలో మోడీ ఫ్రాన్స్‌లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి.. దక్షిణ ఫ్రాన్స్‌లోని అంతర్జాతీయ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్–ఐటీఈఆర్ ప్రాజెక్టును సందర్శించారు. "ది వే" అని పిలుస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా.. భూమిపైన 'మినీ సూర్యుణ్ని' సృష్టిస్తున్నారు. అవును, నిజం. అంతరిక్షంలో భగ భగ మండే సూర్యుడి శక్తి లాంటి అత్యున్నత శక్తిని ఇక్కడ సృష్టిస్తున్నారు. న్యూక్లియర్ ఫ్యూజన్ ప్రక్రియ ద్వారా పారిశ్రామిక స్థాయిలో న్యూక్లియర్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది. అందుకే, ఈ ప్రాజెక్ట్‌తో.. భూమిపై మొట్టమొదటి "మినీ సన్" అభివృద్ధి జరుగుతోందనేది ఆసక్తిని రేపుతోంది. ఈ ప్రదేశాన్ని ప్రధాని మోడీ సందర్శించిన తర్వాత ఈ 'కృత్రిమ మినీ సూర్యుడి'పై మరింత చర్చ జరుగుతోంది. నిజానికి, సూర్యుడు, నక్షత్రాలకు శక్తినిచ్చే న్యూక్లియర్ ఫ్యూజన్ ఎనర్జీని ఉపయోగించడమే ఐటీఈఆర్ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రక్రియ ద్వారా స్థిరమైన, కార్బన్–ఉద్గారరహిత క్లీన్ ఎనర్జీని సృష్టించాలని ఎంతో కాలంగా ప్రపంచ దేశాలు ఆలోచిస్తున్నాయి. కాగా, ఫ్రాన్స్ నేలపై తలపెట్టిన ఈ ప్రపంచ ప్రాజెక్ట్‌లో భారత్ కీలక భాగస్వామిగా ఉంది. ఈ భారీ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చులో 10%వాటా.. అంటే, రూ.17 వేల 500 కోట్లు భారతదేశం ఖర్చుచేస్తోంది. ఇదిమాత్రమే కాదు.. ఈ ప్రత్యేకమైన రియాక్టర్‌లోని అతిపెద్ద భాగమైన రిఫ్రిజిరేటర్‌ను కూడా భారతదేశమే అందిస్తోంది. అంటే, ఈ ప్రాజెక్ట్‌లోని కీలక, ప్రధాన మిషన్‌పై 'మేడ్ ఇన్‌ఇండియా'స్టాంప్ కనిపిస్తుంది. ఈ ఐటీఈఆర్ ప్రస్తుతం ఫ్రాన్స్‌లోని కాడరాచే ప్రాంతంలో నిర్మాణ స్థాయిలో ఉంది. రాబోయే కొన్ని సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్ ద్వారా మొదటి ప్లాస్మాను సృష్టించాలనిభావిస్తున్నారు. ఇక, ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యి, పనిచేయడం ప్రారంభించగానే.. ఐటీఈఆర్ దాని ఫ్యూజన్ ప్రతిచర్యను మొదలుపెట్టడానికి, ఎక్కువ ఎనర్జీని ఉత్పత్తి చేసే మొదటి భారీ–స్థాయి ఫ్యూజన్ రియాక్టర్ కావాల్సి ఉంది. ఇక, ప్రపంచంలోనే అతిపెద్ద టోకామాక్ అనే అయస్కాంత ఫ్యూజన్ పరికరాన్ని అసెంబుల్ చేయడంతో సహా, మండుతున్న ప్లాస్మాను సృష్టించి, దాన్ని నియంత్రించి, చివరికి 500 మెగా వాట్ల న్యూక్లియర్ ఫ్యూజన్ శక్తిని ఉత్పత్తి చేసే అయస్కాంత ఫ్యూజన్ పరికరం పని ఇప్పటికే పూర్తయ్యింది. దాదాపు 200 మంది భారతీయ శాస్త్రవేత్తలు, సహచరులు ప్రముఖ పరిశ్రమలఐటీఈఆర్ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్నాయి. 1985లోనే ఈ అంతర్జాతీయ ఉమ్మడి ప్రయోగం అనే ఆలోచన మొదలయ్యిందిప్రపంచవ్యాప్తంగా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఐటీఈఆర్ ప్రాజెక్ట్ 2034లో శాస్త్రీయ కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం కనిపిస్తుంది. అలాగే, 2036లో డ్యూటెరియం ప్లాస్మాలపై, పూర్తి అయస్కాంత శక్తితో పని మొదలౌతుందని అనుకుంటున్నారు. నిజానికి, ఈ ప్రాజెక్ట్ అసలు ప్లాన్‌తో పోలిస్తే ఇది మూడు సంవత్సరాల ఆలస్యం అయ్యింది. అయినప్పటికీ, దీని సంబంధిత ఫ్యూజన్ ఇంధనం డ్యూటెరియం–ట్రిటియంతో ఆపరేషన్ 2039లో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే, భారత్, ఫ్రాన్స్‌లు అధునాతన అణు రియాక్టర్లపై ఒప్పందం కుదుర్చుకున్నాయి. అత్యాధునిక అణు సాంకేతికతపై ఇండో–ఫ్రెంచ్ సహకారానికి పెద్ద ప్రోత్సాహకంగా, ప్రధాని మోడీ తాజా పర్యటనలో సంతకం చేసిన మూడు అణు ఒప్పందాలలో ఇది ఒకటి. ఇందులో భాగంగా.. రెండు దేశాలు సంయుక్తంగా కొత్త తరం అధునాతన అణు రియాక్టర్లను అభివృద్ధి చేయడానికి అంగీకరించాయి. ప్రపంచానికి అపరిమితమైన క్లీన్ ఎనర్జీ సరఫరాను అందించడానికి ఈ ప్రాజెక్ట్ ప్రయత్నిస్తుంది. దీని మొత్తం ఖర్చు దాదాపు 22 బిలియన్ యూరోలకు పైగా ఉంటుంది. అయితే, ఈ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత భారత్ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని 100% పొందనుంది. నిజానికి, ఈ ప్రాజెక్ట్.. భారత్ పాల్గొంటున్న అత్యంత ఖరీదైన మెగా–సైన్స్ ప్రాజెక్ట్. అలాగే, ప్రపంచవ్యాప్తంగా, ఐటీఈఆర్ అనేది భూమిపైన 21వ శతాబ్దంలో చేపట్టబోయే అత్యంత ఖరీదైన సైన్స్ ప్రాజెక్ట్‌గా కూడా గుర్తింపు పొందింది. ఇంత భారీ ప్రాజెక్ట్‌లో అత్యంత కీలకమైన రియాక్టర్‌ను కలిగి ఉన్న ప్రపంచంలోనే అంశం. ఈ రిఫ్రిజిరేటర్‌ను గుజరాత్‌లోని లార్సెన్ ఏకంగా 3 వేల 800 టన్నులకు పైగా ఉంటుంది. అంటే, కుతుబ్ మినార్ ఎత్తులో దాదాపు సగం అనమాట. కాగా, ఈ భారీ ప్రాజెక్ట్ కోసం, భారతదేశం "ఇన్–కన్డ్" మెటీరియల్‌ను కూడా అందించింది.

## జగద్గిరిగుట్ట వాసులకు అలెర్ట్.. రేపు ఈ ఏరియాల్లో కరెంటు కట్!



జగద్గిరిగుట్ట ఫిబ్రవరి 18 : ఫీడర్ మరమత్తుల కారణంగా బుధవారం జగద్గిరిగుట్టలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ రాధా కిషన్ రెడ్డి తెలిపారు. షిరిడి హిల్స్ ఫీడర్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప, షిరిడి హిల్స్, అంజయ్య నగర్,భూదేవిహిల్స్ , కూన మహాలక్ష్మి నగర్, అంజయ్యనగర్ సి బ్లాక్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 11 నుంచి 1 గంట వరకు వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు. అలాగే జగద్గిరిగుట్ట ఫీడర్ పరిధిలోని జగద్గిరి నగర్ అంజయ్యనగర్, బీరప్పనగర్ మైసమ్మనగర్, సోమయ్యనగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 వరకు కరెంటు ఉండదని చెప్పారు. వేసవి నేపథ్యంలో ఫీడర్ మరమ్మతు, లైన్లమార్పిడి పనులు జరుగుతున్నందున వినియోగదారులు సహకరించాలని ఏఈ రాధాకిషన్ రెడ్డి కోరారు

## దేశం సుభిక్షంగా వుండాలంటే బీజేపీతోనే సాధ్యం



### ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపి ఈటల

ఖమ్మం ఫిబ్రవరి 18:ఖమ్మం, నల్లగొండ, వరంగల్ టీచర్ ఎంఎల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో మీడియా సమావేశంలో ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడారు. పులి సరోత్తం రెడ్డి టీచర్ ఎంఎల్సీ ఎన్నికల్లో మా అభ్యర్థి. ప్రచారంలో తిరుగుతుంటే టీచర్లు ఒకటే చెప్తున్నారు.. 317 జీఓ తెచ్చి కెసిఆర్ టీచర్ల బ్రతుకుల్లో మట్టి కొట్టారు. అంత వేదనకు గురైన సందర్భం మరోటి లేదని టీచర్లు చెప్తున్నారు. దాన్ని తొలగిస్తానని చెప్పిన రేవంత్ కూడా మోసం చేశారు. ఐదు డీయేలు లు పెండింగ్ ఉన్నాయి. పిఆర్సీ అమలు కాలేదు. సీపీఎస్ పెన్షన్ వద్దు అనుకుంటే రాష్ట్రాలు ఆప్షన్ తీసుకోవచ్చు అని కేంద్రం చెపితే కెసిఆర్ తీసివేయలేదు. ఇప్పటివరకు దానిపై రేవంత్ పాలసీ ప్రకటించలేదు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 15 నెలలుగా రాని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్ కాంగ్రెస్ రెండు దగా, మోసం చేశాయి వారి వాసన లేనివారికి మేము ఓటు వేస్తామని టీచర్లు లెక్షరర్లు బాజాప్తా చెప్తున్నారని అన్నారు. యూటీఎఫ్ ని గెలిపిస్తే వారు ఒరగబెట్టింది ఏమీ లేదు. నరోత్తం రెడ్డి కి అపారమైన అనుభవం ఉంది. 317 జీఓ కి వ్యతిరేకంగా కొట్లాడింది బీజేపీ. ఇన్కమ్ టాక్స్ 12 లక్షల 75 వేల వరకు రాయితీ ఇచ్చి మధ్య తరగతి వారికి అండగా ఉంది మోడీ ప్రభుత్వం. బీజేపీ చేస్తే మేలు చేసింది తప్ప హాని చేయలేదు ప్రాక్టికల్ గా ఉంది. మీరంతా మేధావులు, విజ్ఞులు. సంఘాలుగా కాకుండా దేశం గురించి ఆలోచించండి. దేశం సుభిక్షం ఉండాలంటే, నిరుద్యోగం సమస్య పరిష్కారానికి కృషి జరగాలంటే అది బీజేపీతోనే సాధ్యం. 2024–25 బడ్జెట్లో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి 4 లక్షల కోట్లు పెట్టారు. ఈ బడ్జెట్ లో ఉపాధి కోసం గొప్ప నిర్ణయాలు తీసుకున్నారు. 2014 లోపు జాతీయ రహదారుల, ఎయిర్పోర్ట్, రైల్వే పరిస్థితి – ఇప్పటి పరిస్థితి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. కోల్ స్కాం, బోఫోర్స్ స్కాం, 2జి స్కాములు మంత్రులు జైలుకు పోవుడు అప్పుడు ఉంటే.. ఇప్పుడు ఒక్క మచ్చ లేకుండా గొప్పగా జాతి తలెత్తుకునేలా పాలన సాగుతుందని అన్నారు. ఒకప్పుడు భారత దేశం థర్డ్ వరల్డ్ కంట్రీ. ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంక్, ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు అప్పులతో బ్రతికేది. ఇప్పుడు భరోసాగా పాలన సాగుతోంది. అమెరికా ప్రెసిడెంట్ మన మోదీ గారికి కుర్చీ జరిపే పరిస్థితి వచ్చింది. భారత మాత ముద్దు బిడ్డలుగా నేను ఇండియన్ అని గర్వంగా చెప్పుకునే స్థాయి వచ్చింది. సంస్కృతి సంప్రదాయాలు కలగలిపి తీసుకుపోతున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం. ఆఫ్ఘనిస్థాన్ పాకిస్థాన్ బంగ్లాదేశ్ దుస్థితి చూస్తున్నాం.. సిరియా ఇరాన్ ఇరాక్ ధ్వంసం అవుతున్నాయి. కానీ ఇంత పెద్ద దేశం ప్రజాస్వామ్య మూలాలతో ఐక్యంగా ముందుకు సాగడం మోదీ గారి పటిష్ట నాయకత్వం వల్లనే. దాని ఫలితమే డిల్లీ గెలుపు. మోదీ చేతుల్లో దేశం పురోగమనం చెందుతుంది. టీచర్లారా ఎందుకు బీజేపీకి ఓటు వేయాలని డిబేట్ పెట్టండి. కాంగ్రెస్ నిజస్వరూపం తెలిసింది. ఇది చాలా కీలక సందర్భం. సరోత్తం రెడ్డి ఒకటో నెంబర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి. టీచర్లారా మేము మీకు అండగా ఉంటాం. మా చరిత్ర మీకు తెలుసని అన్నారు.

## పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

**మార్చి 17 నుండి 31 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలుజిల్లాలో 593 కేంద్రాల్లో హాజరు కానున్న 28656 మంది విద్యార్థులు..**

**ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా ఉండకూడదు.**

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలి..**

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**



తిరుపతి(విజయ సారథి): జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని, ఎక్కడ కూడా మాస్ కాపింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పదవ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, డి ఆర్ ఓ నరసింహులు, డి ఈ ఓ కె వి ఎన్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ప్రభాకర్ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భనీగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మార్చి 17 నుండి 31 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షా పత్రాలు భద్రపర్చే కేంద్రంలో సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలన్నారు. మార్చి 17 నుండి 31 వరకు 10 వ తరగతి రెగ్యులర్ వారికీ , 17 నుండి మార్చ్ 28 వరకు ఓపెన్ స్కూల్స్ విద్యార్థులకు 10 వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి 12.45 గంటల వరకు జరుగుతాయన్నారు. రెగ్యులర్, ప్రైవేటు కలిపి జిల్లాలో 164 కేంద్రాల్లో 28656 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఓపెన్ స్కూల్స్ పదవ తరగతి చదువుతున్న 1019 మంది విద్యార్థులకు గానూ 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయమని తెలిపారు. ఓపెన్ స్కూల్స్ పదవ తరగతి పరీక్షలు మార్చి 17 వ తేది నుండి 28 వ తేది వరకు, ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి అని అన్నారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ మార్చ్ 3 వ తేది నుండి 15 వ తేది వరకు ఉదయం 9 గంటల నుండిమధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి. ఇంటర్మీడియట్ చదువుతున్న 2838 విద్యార్థులకు గాను14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని, సంబంధిత సమయాలను ముందుగా పత్రికా ముఖంగా తెలియజేయాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. ఈ పరీక్షలు కట్టుదిట్టంగా, ఎక్కడా కాపీ జరగకుండా నిర్వహించాలని తెలిపారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని నియమించాలని, 6 ఫ్లయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలనీ సూచించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జెరాక్స్ కేంద్రాలను, నెట్ సెంటర్లను మూసి వేయాలని తెలిపారు. 10 రూట్ లను ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లను నియమించాలన్నారు. పరీక్షా కేంద్రాలతోపాటు స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు, తాగు నీరు, పారిశుధ్యం ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ కమిషనర్లకు, డి.పి.ఓ కు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద, స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు లను నిర్వహించి అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలని డి.ఎం.హెచ్.ఓ కు సూచించారు.

ఈ సమావేశం లో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ గురుస్వామి రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలకృష్ణ నాయక్, డిప్యూటీ ఈవో బాలాజీ, జిల్లా రవాణా శాఖ అధికారి మురళీ మోహన్, డి పి ఓ సుశీలాదేవి, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు, పోస్టల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మండలంలో నిర్మాణంలో ఉన్న గృహాలను వెంటనే పూర్తి చేయాలి

### పెద్దాపురం డివిజన్ హౌసింగ్ ఈఈ కెవిఆర్ గుప్తా



కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం నగర పంచాయతీ తో పాటు రూరల్ పరిధి గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న గృహాలను వెంటనే పూర్తి చేయాలని పెద్దాపురం డివిజన్ హౌసింగ్ ఈ ఈ సివిఆర్ గుప్తా తెలిపారు. మంగళవారం ఏలేశ్వరం హౌసింగ్ కార్యాలయం ఆవరణలో ఏలేశ్వరం నగర పంచాయతీ మరియు రూరల్ గ్రామాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, ఇమ్యూనిటీ సెక్రటరీ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఏలేశ్వరం మండలం తిరుమలి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గృహ నిర్మాణ లేఔట్లను పత్తిపాడు హౌసింగ్ డిఇ బి. సువర్ణ రాజుతో కలిసి ఈ ఈ పరిశీలించారు. మరియు నూతనంగా నిర్మించిన గృహాలను సందర్శించారు. అనంతరం పెద్దాపురం హౌసింగ్ ఈ ఈ గుప్తా, ప్రత్తిపాడు హౌసింగ్ డి ఈ సువర్ణ రాజు లు మాట్లాడుతూ లబ్ధిదారుల గృహాలను వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం అర్బన్ ఏ ఈ కే. ప్రియాంక ,రూరల్ ఏఈ ఏ. మణికంఠ, వర్క్ ఇన్స్పెక్టర్లు రతన్ రాజు, సుబ్బారావు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పిట్లంలో హత్య.. బానాపూర్‌లో దహనం

లింగంపేట్, ఫిబ్రవరి 18: కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం బానాపూర్ గ్రామ శివారులోనీ అటవీ ప్రాంతంలో కాల్చివేసిన మృతదేహం ఆనవాళ్లను పోలీసులు గుర్తించారు. పిట్లం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన పోషయ్యను సమీప బంధువు హత్య చేసి మృతదేహాన్ని లింగంపేట్ మండలం బాణాపూర్ గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో దహనం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ నెల 2న పోషయ్య తప్పిపోయినట్టు పిట్లంలో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. విచారణలో భాగంగా అనుమానితుడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా.. పోషయ్యను హత్య చేసి బానాపూర్ గ్రామ అటవీ ప్రాంతంలో కాల్చివేసినట్లు వెల్లడించాడు. దీంతో గత రెండు రోజులుగా పోలీసులు అటవీ ప్రాంతంలో గాలిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం పోషయ్యను దహనం చేసిన ప్రాంతాన్ని గుర్తించారు. ఘటనా స్థలంలో శవం పూర్తిగా కాలిపోయి,

## నిజామాబాద్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..

### ఎస్ఐని కారుతో ఢీకొట్టిన దుండగులు



వినాయక్ నగర్, ఫిబ్రవరి 18: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐని దుండగలు కారుతో ఢీ కొట్టారు. నగరంలోని నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఉదయ్ కుమార్.. సోమవారం రాత్రి కోట గల్లి ఏరియాలో తన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అటుగా వచ్చిన ఓ కారును తనిఖీ చేసేందుకు ఆపారు. అయితే డ్రైవర్ వారిని పట్టించుకోకుండా కారును మరింత వేగం పెంచి ఎస్ఐ ఉదయ్ కుమార్‌ను ఢీ కొట్టారు. అనంతరం అక్కడ నుండి పారిపోయారు. కారును పట్టుకునేందుకు సిబ్బంది ప్రయత్నించినప్పటికీ వారు దొరకకుండా వెల్లిపోయారు. తీవ్రంగా గాయపడిన ఉదయ్ కుమార్‌ను హుటాహుటిన నగరంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. తల, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్రంగా గాయాలయ్యాయని, చికిత్స అందిస్తున్నామని వైద్యులు చెప్పారు. నిందితులను పట్టుకునేందుకు నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అందుబాటులో లేని విద్యుత్ శాఖ ఏఈ.. కలెక్టర్‌కు రైతుల ఫిర్యాదు

కారేపల్లి, ఫిబ్రవరి 18 : ఖమ్మం జిల్లా కారేపల్లి మండల పరిధిలోని చీమలపాడు పరిసర ప్రాంతాల్లో ఇవాళ జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ విస్తృతంగా పర్యటించారు. స్థానిక విద్యుత్ శాఖ ఏఈపై ఆ ప్రాంత రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బోరు, బావుల మీద ఆధారపడి పంటలు సాగు చేసుకుంటున్నామని కరెంటు సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల నష్టపోతున్నామని కలెక్టర్ ముందు వాపోయారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా విద్యుత్ హై, లో వోల్టేజ్ సమస్యలు వస్తాయన్నారు. ఏఈ స్థానికంగా అందుబాటులో ఉండకపోవడం వల్ల కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తులకు ఆలస్యం అవుతుందన్నారు. ఫోన్లలో సంప్రదించాలని ప్రయత్నించినా సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేలా కృషి చేయాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. దీంతో స్పందించిన కలెక్టర్ వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయడంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పక్కనే ఉన్న విద్యుత్ శాఖ ఉన్నత అధికారులను ఆదేశించారు.

## ఇక ఆన్ లైన్ లో ఇసుక బుకింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 18, తెలంగాణలో ఇసుక కొరతను తీర్చేందుకు రేవంత్ సర్కారు చర్యలు చేపట్టింది. 24 గంటలు ఆన్‌లైన్ ఇసుక బుకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఇదే సమయంలో.. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎండీసీ) అధికారులు చర్యలు ప్రారంభించారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం చాలాచోట్ల టీజీఎండీసీ ఇసుక రీచ్‌లను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఆయా రీచ్‌ల నుంచి ఇసుక సరఫరా అవుతోంది. గతంలో ప్రభుత్వ రీచ్‌లు, డంపింగ్ యార్డుల్లోని ఇసుక నిల్వల వివరాలను రోజూ మధ్యాహ్నం 12 గంటలకు ఆన్‌లైన్‌లో ఉంచేవారు. 12 తర్వాతే ఇసుక బుకింగ్‌కు అవకాశమిచ్చేవారు. ఈ విధానాన్ని మార్చుతూ.. 24 గంటల ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఒక లారీ నంబర్‌పై ఒకసారి ఆన్‌లైన్ బుకింగ్ చేసుకుంటే.. ఆ వాహనం అన్‌లోడ్ అయ్యాకే మళ్లీ డీడీ చెల్లించే సదుపాయం ఉండేది. ప్రస్తుతం ఒక లారీ నంబర్‌పై మూడు డీడీలు చెల్లించే అవకాశమిస్తున్నారు. కానీ.. 15 రోజుల్లోపే ఇసుక తీసుకెళ్లాలనే నిబంధన విధించారు. గోదావరి నది తీరం వెంట ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి. గోదావరి నదితో పాటు కిన్నెరసాని, ముర్రేడు వంటి నదుల నుంచి ఇసుక యథేచ్ఛగా తరలుతోంది.. స్థానికంగా ట్రాక్టర్ యజమానులు మాఫియాగా ఏర్పడుతున్నారు. నదులు, వాగుల నుంచి ఇసుకను డంప్‌లకు చేరవేస్తున్నారు. అక్కడ్నుంచి టిప్పర్ల ద్వారా వివిధ ప్రాంతాలకు తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు.. అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు సైలెంట్‌గా ఉండటంపై ఆరోపణలు వస్తున్నాయి. భవన నిర్మాణాలు ఊపందుకోవడంతో ఇసుకకు డిమాండ్ పెరుగుతోంది. ఇదే అదునుగా అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. అక్రమ రవాణా కారణంగా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 24 గంటలు ఆన్‌లైన్ ఇసుక బుకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రీచ్‌ల్లో అక్రమ ఇసుక దందాకు అవకాశం లేకుండా.. పోలీస్, రెవెన్యూ, టీజీఎండీసీ అధికారులతో ప్రత్యేక బృందాలను నియమించారు. ఈ టీమ్‌లు నిరంతరం రీచ్‌లను పర్యవేక్షిస్తాయి... ప్రభుత్వ తీసుకున్న ఈ తాజా నిర్ణయంతో.. ఇసుక తగినంత అందుబాటులోకి వస్తుందని అధికారులు చెబుతున్నారు. అటు ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుందని అంటున్నారు

## కాంగ్రెస్ ప్రచారం చేసుకోలేకపోతోందా

హైదరాబాద్, ఫిబ్రవరి 18, తెలంగాణలో దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ.. కేసీఆర్‌పాలనను మరపించేలా పాలన సాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈమేరకు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తోంది. అయితే ఇంకా చాలా హామీలు మిగిలే ఉన్నాయి. అమలు చేసినవాటికన్నా పెండింగ్‌లో ఉన్నవే ఎక్కువగా ఉన్నాయి. దీంతో హస్తం పార్టీకి ఆశించిన మైలేజీ రావడం లేదు. వాస్తవానికి రుణమాఫీ, కొత్త రేషన్‌కార్డుల జారీతో మంచి మైలేజీ వస్తుందని హస్తం నేతలు భావించారు. కానీ, ప్రచారంలో పార్టీ నేతలే వెనుకబడుతున్నారు. అంతర్గత కుమ్ములాటలు, అలకల కారణంగా చేసిన పని చెప్పుకోలేకపోతున్నామని హస్తం నేతలు భావిస్తున్నారు. కలిసి కట్టుగా ప్రభుత్వ చేసే పనులను ప్రజలకు చెప్పాలని పెద్దలు కోరుతున్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఇదే పనిచేస్తున్నారు. అయినా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో నేతలు విఫలం అవుతున్నారు. మరోవైపు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్‌పై విపక్షాలు బలంగా వ్యతిరేక ప్రచారం చేస్తున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ అనేక వియాల్లో కాంగ్రెస్ పాలనను తప్పు పడుతున్నాయి. హామీలు అమలు చేయలేదని ఎత్తి చూపుతున్నాయి. సీఎంఢిల్లీ నెలనెలా ఢిల్లీకి వెళ్లడాన్ని హైలెట్ చేస్తున్నాయి. సోషల్ మీడియా ప్రభావంతో ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదన్న భావనలోనే ఉంటున్నారు. ప్రతిపక్షాల సోషల్ ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో హస్తం పార్టీ సోషల్ మీడియా విఫలమవుతోంది. మరోవైపు పథకాలను కూడా సోషల్ మీడియా వేదికగా పెద్దగా ప్రచారం చేసుకోవడం లేదు. మంచైనా, చెడైనా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే క్షేత్రస్థాయికిచేరుతుంది. దీనిని గుర్తించిన బీఆర్ఎస్ కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారాన్ని విస్తృతం చేస్తోంది. బలంగా గ్రౌండ్ లెవల్‌కు తీసుకెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కొన్ని మంచి పనులు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ. ఇందులో ఫ్రీ బస్సు, రైతు రుణమాఫీ గేమ్ చేంజర్ పథకాలు. కానీ, వీటిని హస్తం నేతలు ప్రచారం చేసుకోవడంలో విఫలమయ్యారు. దీనికి ప్రధాన కారణం నాయకత్వ లోపం, వ్యూహాత్మక తప్పిదం. ఉచిత ప్రయాణంతో నెలకు సుమారు రూ.3 కోట్ల రూపాయలు మహిళలకు మిగులుతున్నాయి. దీనిని ప్రచారం చేసుకోవడం లేదు. క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం లేదు. ఇక రుణమాఫీతో రైతులకు లక్షల మంది రైతులకు కోట్ల రూపాయల లబ్ధి కలిగింది. కానీ దీనిని కూడా సరిగా ప్రచారం చేసుకోలేకపోయింది. రూ.500 సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కారణంగా కూడా పేద, మధ్య తరగతి ప్రజలకు భారీగా లబ్ధి కలుగుతోంది. దీనిని లెక్కలతో సహా వివరించడంలో పాలకులు విఫలమవుతున్నారు. ఈ కారణంగా కాంగ్రెస్ పార్టీ వెనుకబడిపోయింది. ఇదిలా ఉంటే టీపీసీసీ రాష్ట్రంలో క్యాడర్‌ను యాక్టివ్ చేయడంలో విఫలమవుతోంది. బీఆర్ఎస్ ఏ కార్యక్రమం చేసిన క్షేత్రస్థాయిలో సంబురాలు నిర్వహించేది. ఇప్పటికీ ప్రతిపక్షంగా కూడా అదే చేస్తోంది. కానీ, కాంగ్రెస్ పార్టీ ఈ మేరకు కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ఎమ్మెల్యేలు, టీపీసీసీ కూడా ఈమేరకు యాక్టివ్ చేయడం లేదు. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల క్యాడర్‌లో నిస్తేజానికి కారణం. మరోవైపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం కారణంగా కూడా కేడర్ యాక్టివ్‌గా లేదని తెలుస్తోంది.

# మోడీ, రాహుల్ కులాల కుంపట్లు





హైదరాబాద్, ఫిబ్రవరి 18, తెలంగాణ రాజకీయాల్లో కొద్ది రోజుల నుంచి టాపిక్ మారిపోయింది. రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ బీసీ కాదని ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని వాదిస్తున్నారు. వెంటనే బీజేపీ నేతలు రాహుల్ గాంధీ కులం, మతం ఏమిటని ప్రశ్నించడం ప్రారంభించారు. ఈ వాదోపవాదాలు రెండు పార్టీల మధ్య హోరాహోరీగా సాగుతున్నాయి. ప్రతీ రోజూ ఎవరో ఒకరు ఈ అంశంపై చర్చ పెడుతున్నారు. దీంతో బీఆర్ఎస్ గురించి ఎవరూ మాట్లాడటం లేదు. ఆ పార్టీ నుంచి కూడా ఎవరూ ఈ టాపిక్ నుంచి మాట్లాడటం లేదు. బీజేపీ, కాంగ్రెస్ వ్యూహాత్మకంగానే ఈ టాపిక్ అందుకున్నాయని బీఆర్ఎస్ అనుమానిస్తోంది. ప్రధాని నరేంద్రమోదీది బీసీ కులం కాదని ఆయనది అగ్రకులమని అయినప్పటికీ తనను తాను బీసీగా చెప్పుకుని రాజకీయలబ్ది పొందుతున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై వారు కాంగ్రెస్ పార్టీ నేతలు వరుసగా స్పందిస్తున్నారు. మోదీ కులాన్ని రాజకీయంగా చర్చకు పెడుతున్నారు. వీరు మోదీని విమర్శిస్తే బీజేపీ నేతలు ఊరకనే ఉండే అవకాశం లేదు. వారు కూడా ఘాటుగా స్పందిస్తున్నారు. రాహుల్ గాంధీని టార్గెట్ చేసి ఆయనది .. ఏ కులం, ఏ మతం అని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ గాంధీ కులమతాలపై బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ పార్టీ గట్టిగానే కౌంటర్ ఇస్తోంది. దేశవ్యాప్తంగాకులగణన చేసి .. ఆ ఫాంతో రాహుల్ గాంధీ ఇంటికి వెళ్తే ఏ కులమో తెలుస్తుందని కొంత మంది నేతలు సెటైర్లు వేస్తున్నారు. జగ్గారెడ్డి అయితే నేరుగా స్పందిస్తున్నారు. రాహుల్ గాంధీ బ్రాహ్మణ కులానికి చెందిన వ్యక్తి అని.. హిందువు అని చెబుతున్నారు. అయితే బీజేపీ మాత్రం రాహుల్ ఇల్లీగల్లీ కన్వెర్టడ్ గాంధీ అని విమర్శలు చేస్తోంది. ఈ రెండు పార్టీల మధ్య తమ అగ్రనేతల, కుల మతాలపై చర్చ మాత్రం తెగడం లేదు. ఈ కుల, మతాల చర్చలోకి భారత రాష్ట్ర సమితి రాలేదు. అయితే ఈ రెండు జాతీయ పార్టీలు కుట్రపూరితంగా కుమ్మక్కు రాజకీయాలు చేసి కుల, మతాలపై చర్చలు పెడుతున్నారని.. తెలంగాణ ప్రజా సమస్యలను చర్చకు రానివ్వడం లేదని ఆరోపిస్తున్నారు. రాహుల్, మోదీలది ఏ కులం, ఏ మతమయితే ఏంటని.. తెలంగాణలో అమలు చేయాల్సిన హామీలను మలు చేయాలని కవిత డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో ప్రజావ్యతి రేకత కాంగ్రెస్ పై పెరుగుతూంటే..దాన్ని చర్చకు రానివ్వకుండా బీజేపీ సహకరిస్తోందని బీఆర్ఎస్ అనుమానిస్తోంది. అందులో రాజకీయం ఉందో లేదో కానీ.. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే తెలంగాణ పొలిటికల్ వార్ ఫిక్సయింది.

# పౌల్ట్రీ రైతులకు కోట్లల్లో నష్టం




హైదరాబాద్, ఫిబ్రవరి 18, బర్డ్ ఫ్లూ విజృంభిస్తున్నది. ఇప్పటికే ఏపీలో లక్షలాది కోళ్లు చనిపోయాయి. పౌల్ట్రీ రైతులకు కోట్లల్లో నష్టం వాటిల్లింది.. బర్డ్ ఫ్లూ విస్తరిస్తున్న నేపథ్యంలో చికెన్ తినొద్దని ప్రభుత్వాలు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరులో ఓ వ్యక్తిలో బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించడంతో.. రెండు తెలుగు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. ఆంధ్ర సరిహద్దుల్లో నుంచి కోళ్లను తెలంగాణలో కిరానివ్వకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో చికెన్ అమ్మకాలు దారుణంగా పడిపోయాయి. మొన్నటిదాకా కిలో చికెన్ ధర 230 నుంచి 250 వరకు పలకగా.. ఇప్పుడు అది 150 కి పడిపోయింది. దీంతో పౌల్ట్రీ సంస్థలు దారుణంగా నష్టపోతున్నాయి. బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో చికెన్ కు డిమాండ్ అమాంతం పడిపోయింది. అయితే బర్డ్ ఫ్లూ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు హైదరాబాదులో దాడులు చేయడం మొదలుపెట్టారు. హైదరాబాదులోని రసూల్ పుర అన్నా నగర్ ప్రాంతంలో అధికారులు తనిఖీలు నిర్వహించగా దిమ్మ తిరిగిపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఆ తనిఖీల్లో పాల్గొన్న అధికారులు ముక్కు మూసుకోవాల్సి వచ్చింది. హైదరాబాద్ నగరంలో విస్తారంగా రెస్టారెంట్లు, హోటళ్లు ఉంటాయి. వీటన్నింటికీ పాతబస్తీలోని కొన్ని ప్రాంతాల నుంచి చికెన్ సరఫరా అవుతున్నది. చికెన్ కు ప్రస్తుతం డిమాండ్ తగ్గడంతో.. దానిని క్యాష్ చేసుకోవడానికి చికెన్ సప్లయర్స్ సరికొత్త మార్గాన్ని అన్వేషించారు. తక్కువ ధరకు కోళ్లను కొని.. వాటి మాంసాన్ని నిలువ చేయడం మొదలుపెట్టారు. ఇలా నిల్వచేసిన మాంసాన్ని హైదరాబాద్ నగరంలోని వివిధ రెస్టారెంట్లకు, హోటళ్లకు సరఫరా చేస్తున్నారు.. అయితే దీనిపై సమాచారం అందడంతో అధికారులు రసూల్ పుర ప్రాంతంలోని అన్నా నగర్ లో తనిఖీలు నిర్వహించారు. వారు తనిఖీలు నిర్వహించగా ఐదు క్వింటాళ్ల కుళ్ళిన చికెన్ కనిపించింది. పైగా ఆ చికెన్ తీవ్రమైన దుర్వాసన వస్తున్నది. దీంతో షాక్ కు గురికావడం అధికారుల వంతు అయింది. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో చికెన్ తక్కువ ధరకు దొరుకుతున్న నేపథ్యంలో.. రెస్టారెంట్లకు పాత రేటుకే సప్లయర్స్ అమ్ముతున్నారు. పైగా తక్కువ ధరకు కోళ్లను ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేసి.. వాటిని వధించి ఇలా చికెన్ నిల్వ చేస్తున్నారు. బ్రాయిలర్ చికెన్ ఎక్కువ కాలం నిల్వ ఉండదు. దానిని నిల్వ ఉంచాలంటే రసాయనాలు వాడాల్సి ఉంటుంది. అలాంటి పనిని కొంతమంది సప్లయర్స్ చేస్తున్నారు. అయితే వారి దుర్మార్గం ఇప్పుడు ఇలా అధికారులతో వెలుగులోకి వచ్చింది.. ఇప్పుడు మాత్రమే కాదు.. గతంలోనూ ఈ ప్రాంతంలో ఇలానే కుళ్ళిన చికెన్ నిలువ చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. నాడు అధికారులు ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకున్నారు. కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ సప్లయర్స్ తమ ధోరణి మార్చుకోవడం లేదు. అడ్డగోలుగా దోచుకోవడానికి ఇలా కుళ్ళిన చికెన్ అమ్ముతూ.. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు.

# తెలుగు సినీ ఇండస్ట్రీ లో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్నా నటుడు డైరెక్టర్ కళాతపస్వి కె.విశ్వనాథ్ జయంతి



( పెండ్యాల రామ్ కుమార్, మంథని )కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకుడుగానే కాకుండా నటుడుగా కూడా తెలుగు సినీ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేకమైన పేజీలను ఏర్పరచుకున్నారు.. విశ్వనాథ్ గారి పూర్తి పేరు కాశీనాధుని విశ్వనాథ్.. ఈయన గుంటూరు జిల్లా రేపల్లెలో 1930 ఫిబ్రవరి 19న జన్మించారు. ఇక ఈయన విద్యాభ్యాసం మొత్తం అక్కడే హిందూ కాలేజీలో చదివారట. మొదట వారాహి స్టూడియోలో సౌండ్ ఆర్టిస్టుగా తన కెరీర్ ను మొదలుపెట్టిన ఈయన టాలెంట్ను నాగేశ్వరరావు గారు గుర్తించి ఆత్మగౌరవం అనే సినిమాతో డైరెక్టర్ గా అవకాశాన్ని కల్పించారు. ఆ తర్వాత ఈయన కెరియర్లో మలుపు తిప్పిన చిత్రం సిరిసిరిమువ్వ దీంతో ఈయన ప్రతిభ బయటికి వచ్చిందని చెప్పవచ్చు ఇలా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెలుగు తెరకు అందించారు విశ్వనాథ్ గారు. తెలుగు చిత్ర పరిశ్రమకు ఇంతటి గుర్తింపు తెచ్చిన విశ్వనాథ్ 50కుపైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. భారతీయ సంస్కృతికి చిహ్నమైన శాస్త్రీయ కళలను కథలుగా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించారు ఈయన. జాతీయ పురస్కారం గెలుచుకొని తెలుగు సినీ పరిశ్రమలోనే ఒక చరిత్రను సృష్టించారు. ఈయన కెరియర్లు స్వాతిముత్యం స్వయంకృషి శుభలేఖ తదితర చిత్రాలు అందర్నీ ఆలోచింపజేసేలా కనిపిస్తూ ఉంటాయి. 2016లో ఈయన దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం అందుకున్నారు.. 1992లో రఘుపతి వెంకయ్య పురస్కారంతోపాటు పద్మశ్రీ అవార్డును కూడా అందుకోవడం జరిగింది. ఈయన 92 సంవత్సరాల వయస్సు లో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతు ఫిబ్రవరి 2, 2023 గురువారం రోజున హైదరాబాదులోని ఒక ప్రముఖ హాస్పిటల్



# పాపం... దేవేందర్ గౌడ్



హైదరాబాద్, ఫిబ్రవరి 18, దేవేందర్‌గౌడ్ ఒకప్పుడు తెలుగు రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన బీసీ నేత. ఎన్టీఆర్ పిలుపుతో తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన అంచెలంచెలుగా ఎదిగారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి రాజ్య సభ సభ్యుడిగా సుదర్ఘీ రాజకీయ అనుభవం ఉంది. ఎన్టీఆర్ కేబినెట్‌లో బీసీ మంత్రిగా, చంద్రబాబు క్యాబినెట్‌లో హోం మంత్రిపనిచేశారు. ఒక దశలో టీడీపీలో నంబర్ 2గా ఎదిగారు. కానీ ఓ తపుపడు నిర్ణయం అతడి రాజకీయ ప్రయాణానికి బ్రేక్ వేసింది. ఇక చంద్రబాబు నాయుకూడా దేవేందర్‌గౌడ్‌ను బాగా ఎంకరేజ్ చేశారు. 1988 నుంచి 2008 వరకు రాజకీయంగా ఎదురు లేకుండా ఉన్నారు. అయితే 2008లో దేవందర్‌గౌడ్ తీసుకున్న ఓ నిర్ణయం అతని రాజకీయ జీవితానికి శాపంగా మారింది. తెలంగాణ ఉద్యమం విషయంలో టీడీపీని వ్యతిరేకించి పార్టీకి రాజీనామా చేశారు. నవ తెలంగాణ పార్టీ స్థాపించారు. ఈ విషయంలో కేసీఆర్ దేవేందర్‌గౌడ్‌కు సారూప్యత ఉంది. కానీ, అది టీడీపీ నుంచి బయటకురావడం వరకే. కేసీఆర్ తెలంగాణ ఉద్యమంతో ఉవ్వెత్తున ఎగిసారు. రాష్ట్రం సాధించి తెలంగాణకు రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి కూడా అయ్యారు. దేవేందర్‌గౌడ్, కేసీఆర్ లక్ష్యం ఒకటే అయినా కేసీఆర్ బానం సరైన దిశగా పయనించింది. దేవేందర్‌గౌడ్ బానం గురి తప్పింది. నవ తెలంగాణ పార్టీ విఫలమైంది. తర్వాత దేవేందర్‌గౌడ్ మరో తప్పు చేశారు. ఆయన పార్టీని ప్రజారాజ్యంలో విలీనం చేశారు. అసెంబ్లీ, పార్లమెంటుకు పోటీ చేసి ఓడిపోయారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నా ప్రజల నాటి పట్టుకోవడంలో విఫలమయ్యారు. ఆ తర్వాత తన తప్పు అర్థమైంది. దీంతో తప్పు ఒప్పుకుని టీడీపీలో చేరి రాజ్యసభ సభ్యుడు అయ్యారు. తర్వాత అనారోగ్యంతో క్రియాశీల రాజకీయాలకు దూరమయ్యాడు. ఇక చాలాకాలం తర్వాత దేవేందర్‌గౌడ్ మళ్లీ కనిపించారు. టీడీపీతో తన సహచరుడు అయిన రేవంత్‌రెడ్డిచేతుల మీదుగా తాను రాసిన విజయ తెలంగాణ బుక్ ఆవిష్కరింపచేశారు. కారణంగా రాజకీయాల్లో ఉత్థాన పథనాలకు దేవేందర్‌గౌడ్ ఒక ఉదాహరణ. ఇక నాడు టీడీపీలో దేవేందర్‌గౌడ్ నంబర్ 2గా ఉన్న సమయంలో అట్టడుగున ఉన్నవారు ఇప్పుడు మంత్రులు, ముఖ్యమత్రి అయ్యారు. రేవంత్‌రెడ్డి నాడు ఉనికిలోనే లేరు. ఇక ఎర్రబెల్లి దయాకర్ ఎమ్మెల్యేగా ఉన్నా పెద్దగా ప్రాధాన్యం లేదు. తలసాని ఉన్నా ఆయనకు ప్రాధాన్యం లేదు. కానీ అనేక మంది టీడీపీ నేతలు టీఆర్ఎస్, అలియాస్ బీఆర్ఎస్‌లో చేరారు. తర్వాత మంత్రులు అయ్యారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరి సీఎం అయ్యారు సరైన సమయంలో నిర్ణయం తీసుకున్న కేసీఆర్, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. దేవేందర్‌గౌడ్ పొలిటికల్ కెరీర్ మాత్రం ముగిసింది.

## ఫ్లై ఓవర్లు కింద గేమింగ్ జోన్స్...

హైదరాబాద్, ఫిబ్రవరి 18, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు కొత్తగా ఫ్లైఓవర్లు నిర్మించిన సంగతి తెలిసిందే. చాలా ప్రాంతాల్లో కొత్తగా ఫ్లైఓవర్లు నిర్మించారు. కొన్ని ఏరియాల్లో అయితే కి.మీ పొడవునా వీటిని ఏర్పాటు చేశారు. అయితే ఈ ఫ్లైఓవర్ల కింద చాలా విశాలమైన స్థలాలు ఉన్నాయి. ప్రస్తుతం అవి నిరూపయోగంగా ఉండగా.. మల్టీ పర్పస్‌గా వాటిని వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు ఎక్కువ వెడల్పు ఉన్న పైవంతెనలను జీహెచ్ఎంసీ అధికారులు గుర్తిస్తున్నారు. ఇప్పటికే షేక్‌పేట ఫ్లైఓవర్‌ను క్రీడా మైదానంలా మార్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం చాలా కాలనీలకు పార్కులు, ఆట స్థలాల కొరత ఉండగా.. దాన్ని కొంత వరకైనా భర్తీ చేసేందుకు.. ఫ్లైఓవర్ల కింద ఉండే స్థలాన్ని ఉపయోగించుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సీఎం సూచనల మేరకు జీహెచ్ఎంసీ అధికారులు నగరంలోని ఫ్లైఓవర్లపై అధ్యయనం చేస్తున్నారు. ఎక్కడైతే మల్టీపర్పస్‌గా వినియోగించుకోవటానికి వీలుటుందో వాటిపై అధ్యయనం చేస్తున్నారు. షేక్‌పేట పైవంతెన మొ?త్తం పొడవు 2.5కి.మీ కాగా, 24మీటర్ల వెడల్పుతో దీన్ని నిర్మించారు. 24 మీటర్ల వెడల్పుతో ఫ్లైఓవర్ కింద ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించారు. సీఎం ఆదేశాల మేరకు అక్కడ పార్కు, గేమింగ్ జోన్ ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇక ఆరాంఘర్-జూపార్కు కొత్త ఫ్లైఓవర్, జేఎన్‌టీయూ నుంచి మలేషియన్ టౌన్‌షిప్ ఫ్లైఓవర్, కొత్తగూడ కూడలి ఫ్లైఓవర్, లాలాపేట, నాగోల్, కామినేని కూడళ్ల ఫ్లైఓవర్లు కూడా చాలా ఎక్కువ వెడల్పుతో నిర్మించారు. వాటి కింద క్రీడా వసతులు కల్పించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు పరిశీలిస్తున్నారు. ఒకటో పిల్లరు నుంచి రెండో పిల్లరు మధ్య పచ్చదనానికి పాధాన్యం ఇస్తూ మొక్కలు, వాటి చుట్టూ కుర్చీలు, నడక మార్గం ఏర్పాటు చేస్తారు. రెండు, మూడో పిల్లర్ల మధ్య కార్లు, బైకులకు పార్కింగ్ వసతి కల్పిస్తారు. మూడు, నాలుగో పిల్లర్ల మధ్య యోగా సెంటర్, పిల్లల పార్కు, ఓపెన్ జిమ్ వంటివి ఏర్పాటు చేయనున్నారు. నాలుగు, ఐదో పిల్లర్ల మధ్య స్కేటింగ్ రింగ్, ఐదు, ఆరో పిల్లర్ల మధ్య బ్యాడ్మింటన్ కోర్టు, సీటింగ్ ఏరియా ఏర్పాటు చేస్తారు. ఆరు, ఏడో పిల్లర్ల మధ్య బాక్స్ క్రికెట్. ఏడు, ఎనిమిదో పిల్లర్ల మధ్య మొక్కలు, కుర్చీలు. ఏర్పాటు చేస్తారు. ఒకటో పిల్లరు నుంచి ఎనిమిదో పిల్లరును కలుపుతూ అంచుల్లో వాకింగ్ ట్రాక్, సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేస్తారు.

## అనాధాశ్రమంలో అగ్ని ప్రమాదం - ఆరుగురికి గాయాలు

గన్నవరంగన్నవరంలోని లిటిల్ లైట్స్ అనాధాశ్రమంలో సోమవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఘటనలో ఆరుగురు విద్యార్థులకు గాయాలు అయ్యాయి.వారిని108 లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనాధాశ్రమం లో 140 మంది విద్యార్థులు వున్నారు. రాత్రివేళ ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దాంతో విద్యార్దులు భయంతో పరుగులు పెట్టారు. ఆరుగురు విద్యార్థులు ఆశ్రమంలోనే ఉండిపోవడంతో స్థానికులు తలుపులు పగలగొట్టి బయటికి తీసుకొచ్చారు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేసారు.

## హామీల అమలు కోసం క్యాలెండర్

విజయవాడ, ఫిబ్రవరి 18, ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ కూటమి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సిద్ధమవుతుంది. వరసగా హామీలను అమలు చేయాలని నిర్ణయించింది. వచ్చే నెల నుంచి ఇక సూపర్ సిక్స్ హామీల అమలు నెలకొకటి అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఎన్నికల వేళ హామీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి పెరిగింది. కేవలం రాజధాని నిర్మాణాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని, తమ గోడును పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. స్థానిక నేతల వద్ద కూడా ప్రజలు ఇదేరకమైన అభిప్రాయాన్ని వెళ్ల గక్కుతుండటంతో ఇక వరసగా హామీలు అమలు చేయాలని నిర్ణయించారు.ముందుగా మార్చి నెల నుంచి అంటే ఉగాది నాటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయనున్నారు. దీనికి సంబంధించి విధివిధానాలను రూపొందించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. అదే సమయంలో ఇతర రాష్ట్రాల్లో అనుసరించే పద్ధతులను అధ్యయనం చేసి వచ్చిన మంత్రుల కమిటీ కూడా ప్రభుత్వానికి నివేదిక అందించింది. అయితే జిల్లాల వరకే ఉచిత బస్సు ప్రయాణాన్ని పరిమితం చేస్తే పెద్దగా భారం పడదని నివేదికలో పేర్కొనడంతో ఆ దిశగా అమలు చేయాలని నిర్ణయించారు. ఉగాది రోజు చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నా వారికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించారు. ఏప్రిల్ నెల నుంచి ఈ పథకం మొదలయ్యే అవకాశాలున్నాయి. అయితే లబ్దిదారుల ఎంపిక ఏ విధంగా ఉండాలన్న దానిపై కూడా ఇప్పటికే క్లారిటీకి వచ్చారు. ఆధార్ కార్డుతో పాటు తెలుపు రంగు రేషన్ కార్డు ఉన్న వారికి ఈ పథకం అమలు చేయనున్నారని తెలిసింది. ఇప్పటికే దీనికి సంబంధించిన లబ్దిదారుల జాబితాను తయారు చేసే పనిలో అధికారులు ఉన్నారు. ఎంత మంది ఉన్నా అందరికీ ఇస్తామని చెప్పడంతో అది మరింత భారం కాకుండా కొన్ని నిబంధనలు రూపొందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.. ఈ పథకం కింద ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కూటమి పార్టీల మ్యానిఫేస్టోలో కూడా పెట్టారు. అయితే కేంద్ర ప్రభుత్వం తరహాలోనే మూడు విడతలుగా నగదును రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. తొలి విడత నిధులను మే నెలలో ఇచ్చేందుకు అవసరమయిన నిధులను సిద్ధంచేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించినట్లు సమాచారం. దీంతో వరసగా మార్చి, ఏప్రిల్ మే నెలల్లో తాము ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతుంది. బడ్జెట్ లో కూడా వీటికి నిధులు కేటాయించే అవకాశాలున్నాయి.

## క్లీన్ ఎనర్జీ హబ్ గా ఆంధ్ర

రాజమండ్రి, ఫిబ్రవరి 18, ఏపీని గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే ఇప్పటికే గ్రీన్ పాలసీని తీసుకువచ్చారు. దీంతో గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తిని చూపుతున్నాయి. మరోవైపు కాకినాడలో ఏఎం గ్రీన్ ఎనర్జీ సంస్థ.. ఇంటిగ్రేటెడ్ గ్రీన్ అమ్మోనియా కాంప్లెక్స్ నిర్మాణానికి సంకల్పించింది. కాకినాడలో రూ.12000 కోట్లతో ఇంటిగ్రేటెడ్ గ్రీన్ అమ్మోనియా కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నారు. తాజాగా నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు. కాకినాడ గ్రీన్ అమ్మోనియా కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి అయితే ఏడాదికి ఒక మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి అవుతుందని అంచనా.మరోవైపు కాకినాడలో ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రైవేట్ లిమిటెడ్ .. గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 కింద దీనికి ఆమోదం తెలిపింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఇప్పటికే జీవో కూడా జారీ చేశారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 కింద ఈ ప్రాజెక్టుకు అనేక ప్రోత్సాహకాలు కూడా ప్రభుత్వం ఇవ్వనుంది. ఎస్‌జీఎస్‌టీ రెవెన్యూలో వంద శాతం రీయింబర్స్‌మెంట్ ఇవ్వనున్నట్లు తెలిసింది. అయితే రాష్ట్రం పరిధిలో జరిపే గ్రీన్ అమ్మోనియా విక్రయాలకు మాత్రమే దీనిని ఐదేళ్ల పాటు అమలు చేయనున్నట్లు తెలిసింది.మరోవైపు క్లీన్ ఎనర్జీ రంగానికి సంబంధించి ఏపీలో పలు ప్రాజెక్టులు నడుస్తున్నాయి. లక్షా 85 వేల కోట్ల పెట్టుబడితో అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ 1,200 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నారు .ఈ హబ్ ద్వారా 57 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. అలాగే ఈ ప్లాంట్ నుంచి 2028 నాటికల్లా గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాలనేది అధికారుల ఆలోచన. మొత్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏపీని గ్రీన్ హై... ప్ర...




# బలప్రదర్శనకు జనసేన...



కాకినాడ, ఫిబ్రవరి 18, : జనసేన ఆవిర్భావ వేడుకలు పిఠాపురంలో జరగనున్నాయి. మార్చి 14న పెద్ద ఎత్తున ఆవిర్భావ వేడుకలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్దమవుతున్నారు. ఈ సంధర్భంగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా జనసేన అధినాయకత్వం ప్రణాళిక రూపొందించింది. ఎన్నికల్లో విజయం తర్వాత నిర్వహించనున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇంతకు ఈ సభ బలనిరూపణ కోసమా? వాస్తవంగా ఆవిర్భావ సభనే అంటూ రాజకీయ విశ్లేషకులు పెద్ద స్థాయిలో చర్చ సాగిస్తున్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టడంలో జనసేన కీలకంగా వ్యవహరించిందన్నది బహిరంగ రహస్యమే. వెంటీలేటర్ పై ఉన్న టీడీపీకి బీజేపీతో జతచేయించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఊపిరి అందించారని పలువురి అభిప్రాయం. ఇదే మాటను పలుమార్లు టీడీపీ అధినేత చంద్రబాబు కూడా చెప్పకనే చెప్పారు. అయితే కూటమి ఏకంగా 164 సీట్లలో విజయఢంకా మోగించింది. ఆ తర్వాత సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ లు భాద్యతలు చేపట్టారు. ఈ ప్రభుత్వం ఇప్పటికే 8 నెలల పాలనా కాలాన్ని పూర్తి చేసుకుంది.అయితే ప్రభుత్వం వరకు ఓకే గానీ, కూటమిలోని పార్టీలు మాత్రం ఎవరి బలాన్ని వారు పెంచుకొనే పనిలో పడ్డారని చెప్పవచ్చు. ఇటీవల టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను నిర్వహించగా, ఊహించని స్థాయిలో కోటికి పైగా సభ్యత్వ నమోదు సాగింది. అలాగే వైసీపీ నుండి వచ్చిన పలువురు నాయకులకు టీడీపీ వెల్ కమ్ చెప్పింది. పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడంలో ఏమాత్రం వెనక్కు తగ్గినా ఊరుకొనే ప్రసక్తే లేదని ఇప్పటికే పలుమార్లు తమ ఎమ్మెల్యేలకు చంద్రబాబు క్లాస్ తీసుకున్నారు. మొత్తం మీద టీడీపీని మరింత బలోపేతం చేసేలా ఓ వైపు చంద్రబాబు, మరోవైపు నారా లోకేష్ తమ రాజకీయ పావులు కదుపుతున్నారు.ఇక కూటమిలో రెండో పార్టీగా రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీ జనసేన. ఇప్పటి వరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభుత్వ పాలనా పరమైన అంశాలపై దృష్టి సారించారు. అలాగే జనసేనలో నెంబర్ ? 2 గా గల నాదెండ్ల మనోహర్ కూడా మంత్రి వర్గంలో ఉండడంతో పార్టీ క్యాడర్ కు అంతగా అందుబాటులో లేరని ప్రచారం. మరో జనసేన కీలక నేత, పవన్ సోదరుడు నాగబాబు పార్టీ వ్యవహారాలను చూస్తూ వస్తున్నారు. ఇటీవల చిత్తూరు జిల్లాలో పార్టీలో చేరికల నేపథ్యంలో నాగబాబు హాజరై, పార్టీలోకి వారిని సాదరంగా స్వాగతించారు. ఈ దశలోనే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మరికొందరు నేతలకు జనసేన కూడా స్వాగతం పలికింది. ఓ వైపు కోటికి పైగా సభ్యత్వ నమోదు పూర్తి చేసుకొని టీడీపీ క్యాడర్ హుషారుగా ఉండగా, ప్రస్తుతం జనసేన బలాన్ని కూడా పెంచుకోవాలన్న లక్ష్యం పార్టీ అగ్ర నాయకత్వంలో కనిపిస్తోంది.ఈ సందర్భంగానే పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో మార్చి 14న పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించేందుకు పవన్ సిద్దమయ్యారు. ఎన్నికల్లో తమ పార్టీ వందశాతం స్ట్రైక్ రేట్ తో విజయాన్ని అందుకున్న తర్వాత నిర్వహిస్తున్న తొలి పార్టీ సమావేశం ఇది. ఈ భారీ బహిరంగ సభ ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసుకొనేలా పవన్ ప్లాన్ చేసినట్లు టాక్ నడుస్తోంది. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చేందుకు ఇప్పటి నుండే ఆయా జిల్లాల పార్టీ నాయకులకు తగు సూచనలు చేసినట్లు సమాచారం.ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేసి, మళ్ళీ యావత్ దేశం దృష్టి ఆకర్షించేలా చేయాలన్నది పవన్ అభిమతమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా విస్తృతం చేసి, పార్టీ క్యాడర్ కు ఇప్పటి నుండి అందుబాటులో ఉండాలని పవన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. 2029 ఎన్నికల సమయానికి రాష్ట్ర వ్యాప్తంగా జనసేనకు ప్రతి గ్రామంలో క్యాడర్ ఉండాలన్నది పవన్ అభిమతమట. మొత్తం మీద పిఠాపురం జనసేన ఆవిర్భావ సభ.. బల నిరూపణ సభ కానుందని రాజకీయ విశ్లేషకుల మధ్య తీవ్రస్థాయిలో చర్చ సాగుతోంది.

# టీడీపీ టార్గెట్ లో మరో ఇద్దరు వైసీపీ నేతలు

విజయవాడ, ఫిబ్రవరి 18, కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన ఎనిమిది నెలల తర్వాత వైసీపీ కీలక నేతల అరెస్ట్ లు ప్రారంభమయ్యాయి. బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ ను ఒక మర్డర్ కేసులో జైలుకు పంపారు. అదే సమయంలో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సయితం నెల్లూరు జైలు లో కొద్ది రోజులు ఉండి తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు. తాజాగా వల్లభనేని వంశీ అరెస్ట్ కావడంతో తర్వాత గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నానిని అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జోరుగా జరుగుతుంది. కొడాలి నాని ఇప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లిపోయారని అంటున్నారు. తాజాగా మరో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పేరు కూడా అదే స్థాయిలో వినపడుతుండటం విశేషం.వెల్లంపల్లి శ్రీనివాస్ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేసి కూటమి ప్రభుత్వం ఆగ్రహానికి గురయ్యారు. దీంతో పాటు ఆయనపై అనేక కేసులు నమోదు కావడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిసింది. మంత్రిగా ఉన్న సమయంలోనూ, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దుర్గగుడి లో జరిగిన అవినీతిపై అనేక ఆరోపణలున్నాయి. దీనికి సంబంధించిన ఫిర్యాదుల కోసం వెయిట్ చేస్తున్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే వెల్లంపల్లి శ్రీనివాస్ పై కేసు నమోదు చేసే అవకాశముంది. దీనికి సంబంధించిన ఆధారాలను సేకరించడంలో ఒక బృందం బిజీగా ఉందని చెబుతున్నారు. వెల్లంపల్లి శ్రీనివాస్ పై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను సిద్ధం చేస్తున్నారు.వెల్లంపల్లి శ్రీనివాస్ అనేక పార్టీలు మారారు. తొలుత ప్రజారాజ్యం పార్టీలో చేరి 2009 లో ఆయన విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి గెలిచారు. అనంతరం కాంగ్రెస్ లో ప్రజారాజ్యం విలీనం చేయడంతో వెల్లంపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ లో చేరిపోయారు. తర్వాత బీజేపీలో చేరారు. అనంతరం వైసీపీలో చేరి 2019 ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత జగన్ కేబినెట్ లో దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆర్యవైశ్య సామాజికవర్గానికి చెందిన వెల్లంపల్లి శ్రీనివాస్ అధికారంలోకి రాగానే పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేశారు. పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగతంగా విమర్శలకు దిగడంతో జనసైనికుల ఆగ్రహానికి గురయ్యారు. జగన్ ప్రాపకం సంపాదించడం కోసమే వెల్లంపల్లి శ్రీనివాస్ ఈ రకమైన వ్యాఖ్యలు చేశారన్న టాక్ ఉంది.గన్నవరం తర్వాత గుడివాడ.. ప్రచారం ఉంది. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మంత్రి హోదాలో కనకదుర్గ దేవాలయంలో పాల్పడిన అవకతవకలు ఆయనకు ఉచ్చు బిగియనున్నాయి. టిక్కెట్ల విషయంలోనూ, చీరల అమ్మకాల్లోనూ అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో వెల్లంపల్లి శ్రీనివాస్ పై వరసగా కేసులు నమోదయ్యే అవకాశాలున్నాయని బెజవాడలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. దీనిని ప్రచారంగా మాత్రమే కొట్టిపారేయాల్సిన అవసరం లేదని, త్వరలోనే మరికొందరు నేతలు జైలు పాలు కాక తప్పదన్న టీడీపీ నేతల హెచ్చరికలు ఇందుకు అద్దం పడుతున్నాయి.

# భయపెడుతున్న జీబీఎస్...



గుంటూరు, ఫిబ్రవరి 18, ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అలసందలపల్లికి చెందిన కమలమ్మ అనే వృద్ధురాలు జీబీఎస్‌తో గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. 13 రోజుల పాటు చికిత్స పొందిన బాధితురాలు.. పరిస్థితి విషమించడంతో కన్నుమూసింది. మరో బాధితురాలు ఐసీయూలో చికిత్స పొందుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు జీబీఎస్ లక్షణాలతో శ్రీకాకుళం జిల్లా గోదాయవలసకు చెందిన యువంత్ అనే బాలుడు.. విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఆ గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి..అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే జీబీఎస్ అంటు వ్యాధి కాదని..ఇన్ఫెక్షన్ల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని సూచిస్తున్నారు.అరుదుగా లక్షమందిలో ఒకరిద్దరికే వచ్చే జీబీఎస్ అనే నరాల సంబంధిత వ్యాధి కేసులు ఏపీలో ఇటీవల ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గుంటూరు ప్రభుత్వాసుపత్రికి ఈ నెల 11న ఒక్కరోజే ఏడు కేసులు వచ్చాయి. వారిలో ఇద్దరు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. ఇదే వ్యాధితో కాకినాడలో ఇటీవల ఇద్దరు చేరారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో ఈ వ్యాధితో 17 మంది చికిత్స పొందుతున్నారు. రాష్ట్రంలో ఒక్కసారిగా జీబీఎస్ కేసులు పెరగడంతో ప్రభుత్వం అప్రమత్తమయింది. జీబీఎస్ కేసులపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు..ప్రభుత్వ యంత్రాంగం అలర్ట్‌గా ఉండాలని సూచించారు.ఏపీ వ్యాప్తంగా గత ఏడాది 301 జీబీఎస్ కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది ఇప్పటివరకూ 43 కేసులను గుర్తించినట్టు చెప్పారు..మంత్రి సత్యకుమార్. ప్రస్తుతం 17 మంది బాధితులు చికిత్స పొందుతున్నారని వివరించారు. 85 శాతం మందికి చికిత్స అవసరం లేకుండానే ఈ వ్యాధి తగ్గుతుందని..కేవలం 15 శాతం మందికి మాత్రమే చికిత్స అవసరమవుతుందని చెప్పారు..సత్యకుమార్. ఈ వ్యాధికి అవసరమైన చికిత్స సదుపాయాలతో పాటు వ్యాక్సిన్లు కూడా సరిపడా ఉన్నాయని..ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం ఖర్చు గురించి ఎక్కడా ఆలోచించకుండా.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు తగినన్ని ఇంజెక్షన్లను అందుబాటులో ఉంచుతోందని స్పష్టం చేశారు. కరోనాలో జీబీఎస్ అంటు వ్యాధి కాదని.. జెనెటికల్ కూడా కాదని స్పష్టం చేశారు..ఏపీ హెల్త్ సెక్రటరీ కృష్ణబాబు. వ్యాధికి కచ్చితమైన కారకాలపై ఎలాంటి నిర్ధారణ లేదని..ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జీబీఎస్ ఉందన్నారు. లక్షల్లో ఒకరికి మాత్రమే జీబీఎస్ వ్యాధి సోకే అవకాశం ఉంటుందని..వచ్చిన వారిలో కూడా 5 నుంచి 7 శాతం మాత్రమే మరణాలు సంభవిస్తున్నాయని చెప్పారు. ఒక్కసారిగా కాళ్లు చచ్చుబడినట్టు అనిపిస్తే..వెంటనే వైద్యులను సంప్రదించాలి..వ్యాధిని ముందుగా గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని వివరించారు.గులియన్ బారే సిండ్రోమ్ అంటువ్యాధి కాకపోయినా.. అప్రమత్తంగా ఉండాల్సిదే. అయితే గతంలో పెద్దవారిలో మాత్రమే కనిపించే ఈ వ్యాధి.. ఇప్పుడు పిల్లలు, శిశువులకూ సోకడం ఆందోళన కలిగిస్తోంది. నూటికి 95 శాతం మంది వ్యాధిగ్రస్తుల్లో ఈ వ్యాధి ప్రాణాంతకం కాకపోయినా..సకాలంలో చికిత్స అందించకపోతే ప్రమాదం. ఇది ఒకరకంగా పక్షవాతం లాంటిదే. చాలావరకు ఇతరత్రా ఇన్‌ఫెక్షన్లు వచ్చినవారికే మొదలవుతుంది. వ్యాధి తీవ్రమైతే కండరాలు చచ్చుబడతాయి. వ్యాధి లక్షణాల్ని సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే నయం చేయవచ్చు. వేళ్లు, మడమలు, మణికట్టు వంటి చోట్ల సూదులతో పొడుస్తున్నట్లు అనిపించడం.. కాళ్లలో మొదలైన బలహీనత పైకి విస్తరించడం, కాళ్ల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. వ్యాధి తీవ్రమైతే శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బంది అవుతుంది. వారికి వెంటిలేటర్‌పై చికిత్స అందించాల్సి ఉంటుంది. నర్వ్ కండక్షన్, ఎలక్ట్రోమయోగ్రఫీ, సీఎస్ఎఫ్, ఎంఆర్ఐ వంటి పరీక్షలతో.. వ్యాధిని నిర్ధారిస్తారు. వ్యాధి సోకిన తొలి దశలోనే ఆస్పత్రిలో చేరితే.. 4 వారాల్లో కోలుకునే ఛాన్స్ ఉంటుంది. వ్యాధి ముదిరితే..కోలుకోవడానికి దాదాపు 6 నెలలు పట్టొచ్చు. అత్యధిక శాతం మందిలో ఇన్‌ఫెక్షన్ మొదలైన ఒకట్రెండు వారాల తర్వాతే ఇది బయటపడుతుంది. ఇతర ఇన్‌ఫెక్షన్లు వచ్చినా, కలుషితమైన నీరు, ఆహారం తీసుకున్నా ఈ వ్యాధి సోకే అవకాశాలున్నాయి. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం..కాచి, వడబోసిన నీళ్లను తాగడం..ఉడికించిన ఆహారాన్ని తీసుకోవడం వంటి చర్యలతో వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చు.20 వేల వరకు ఇంజెక్షన్‌ఇమ్యునోగ్లోబిన్ ఇంజెక్షన్ ధర రూ.20 వేల వరకూ ఉంటుందన్న మంత్రి.. జీబీఎస్ రోగులకు రోజుకు ఐదు ఇంజెక్షన్లు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అలా ఐదురోజుల పాటు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. మరోవైపు జీబీఎస్ కారణంగా ఏపీలో తొలి మరణం ఆదివారం సంభవించింది. ప్రకాశం జిల్లాకు చెందిన మహిళ జీబీఎస్ వ్యాధితో బాధపడుతూ గుంటూరు ఆస్పత్రిలో ఆదివారం ప్రాణాలు కోల్పోయింది. అయితే లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదిస్తే కోలుకోవచ్చని వైద్యులు చెప్తున్నారు. కాళ్ల తిమ్మిర్లు, పక్షవాతం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# నల్ల ద్రాక్ష ఆరోగ్య రక్ష..!

నల్ల ద్రాక్షలో సహజ చక్కెరలు ఉండటం వల్ల మధుమేహం బాధితులకు మంచి పండుగా నిపుణులు చెబుతున్నారు. ఎండిన నల్ల ద్రాక్షలో పొటాషియం కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది బీపీని కంట్రోల్ చేయడంతో సహాయపడుతుంది. వీటిని తింటే రక్తనాళాలు రిలాక్స్ అవుతాయి. ఎండిన నల్ల ద్రాక్షలో ఐరన్ సైతం లభిస్తుంది. ఇది రక్తహీనత సమస్యను దూరం చేస్తుంది. ఎండిన నల్ల ద్రాక్ష తింటే ఆరోగ్యం మెరుగుపడుతుంది. నల్ల ద్రాక్ష, బ్లాక్ గ్రేప్స్.. చాలా మందికి ఇష్టమైన ఫ్రూట్స్.. అంతేకాదు.. ఇవి పుష్కలమైన పోషకాలతో ఉంటాయి. నల్ల ద్రాక్షలోని యాంటీ ఆక్సిడెంట్లు కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. విటమిన్ బితో పాటు ఫైబర్, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం వంటి మూలకాలు నల్లద్రాక్షలో సమృద్ధిగా లభిస్తాయి..నల్లద్రాక్షలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది మనలో రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను దూరం చేస్తుంది. ఇందులో ఉండే కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం ఎముకలకు మంచిది. ఎముకల ఆరోగ్యాన్ని కాపాడి, బోలు ఎముకల సమస్య రాకుండా చేస్తుంది. అంతేకాదు..ఇందులో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి బాడీలోని ఫ్రీ రాడికల్స్‌ని బ్యాలెన్స్ చేస్తాయి. దీంతో కొంతవరకూ క్యాన్సర్ తగ్గుతుంది.నల్లద్రాక్షలో ల్యూటిన్, జియాక్సంతిన్ వంటి సమ్మేళనాలు కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. వయసు పెరిగే కొద్దీ వచ్చే కంటి సంబంధిత సమస్యల్ని తగ్గిస్తాయి. క్షీణత, కంటి శుక్లం వంటి ప్రమాదాలు దూరమవుతాయి. నల్లద్రాక్షలోని యాంటీ ఆక్సిడెంట్స్ మంట, చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రెస్వెరాట్రాల్, ఫ్లేవనాయిడ్స్, ఆంథోసైనిన్స్ వంటి పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇది ఆక్సీకరణ ఒత్తిడి నుండి శరీరాన్ని కాపాడుతుంది. నల్లద్రాక్షలో పొటాషియం రక్తపోటుని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. రక్తపోటుని తగ్గించడం వల్ల స్ట్రోక్ ప్రమాదం కూడా తగ్గుతుంది.అంతేకాదు.. నల్లద్రాక్షలో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగు కదలికలను ఆరోగ్యంగా మార్చుతుంది. ఎండిన నల్ల ద్రాక్ష తింటే మలబద్దకం దూరం అవుతుంది. బరువు తగ్గాలనుకునేవారు నల్ల ద్రాక్ష తినటం మంచిది. ఇందులో అతితక్కువ క్యాలరీలు ,ఫైబర్ అధిక మొత్తంలో నీరు ఉంటుంది. నల్ల ద్రాక్షలో సహజ చక్కెరలు ఉండటం వల్ల మధుమేహం బాధితులకు మంచి పండుగా నిపుణులు చెబుతున్నారు. ఎండిన నల్ల ద్రాక్షలో పొటాషియం కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది బీపీని కంట్రోల్ చేయడంతో సహాయపడుతుంది. వీటిని తింటే రక్తనాళాలు రిలాక్స్ అవుతాయి. ఎండిన నల్ల ద్రాక్షలో ఐరన్ సైతం లభిస్తుంది. ఇది రక్తహీనత సమస్యను దూరం చేస్తుంది. ఎండిన నల్ల ద్రాక్ష తింటే ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# మీ జీవితంలో ఒక్కసారైనా చూడాల్సిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు..!



ఉత్తరాఖండ్.. దేవభూమిగా పిలువబడే ఈ ప్రాంతం ఆధ్యాత్మికతకు నెలవు. ఇక్కడ అనేక పురాతన దేవాలయాలు ఉన్నాయి. ఇవి భక్తులకు మోక్షాన్ని ప్రసాదిస్తాయి. వీటిలో కొన్ని దేవాలయాలు భవిష్యత్తును సూచిస్తాయని నమ్ముతారు. జోషిమత్‌లో జ్యోతేశ్వర్ మహాదేవ్ ఆలయం ఉంది. ఇక్కడ స్వయంభువు శివలింగం ఉంది. ఈ ఆలయాన్ని ఎనిమిదో శతాబ్దంలో స్థాపించారు. ఇక్కడ 2500 సంవత్సరాల నాటి కల్పవృక్షం ఉంది. ఈ చెట్టు కింద ఆది శంకరాచార్యులు జ్ఞానం పొందారు. ఈ ఆలయం జ్ఞానానికి, ఆధ్యాత్మిక చింతనకు కేంద్రంగా విరాజిల్లుతోంది. ఈ దేవాలయాలు ఉత్తరాఖండ్‌లో చూడదగిన ప్రదేశాలు. ఇవి ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయి. ఇక్కడి ప్రశాంత వాతావరణం మనసుకు ఎంతో ఊరటనిస్తుంది.



జోషిమత్‌లో జ్యోతేశ్వర్ మహాదేవ్ ఆలయం ఉంది. ఇక్కడ స్వయంభువు శివలింగం ఉంది. ఈ ఆలయాన్ని ఎనిమిదో శతాబ్దంలో స్థాపించారు. ఇక్కడ 2500 సంవత్సరాల నాటి కల్పవృక్షం ఉంది. ఈ చెట్టు కింద ఆది శంకరాచార్యులు జ్ఞానం పొందారు. ఈ ఆలయం జ్ఞానానికి, ఆధ్యాత్మిక చింతనకు కేంద్రంగా విరాజిల్లుతోంది. ఈ దేవాలయాలు ఉత్తరాఖండ్‌లో చూడదగిన ప్రదేశాలు. ఇవి ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయి. ఇక్కడి ప్రశాంత వాతావరణం మనసుకు ఎంతో ఊరటనిస్తుంది.జోషిమఠ్‌లో గంధ మదన్ పర్వతంపై నరసింహ స్వామి ఆలయం ఉంది. ప్రపంచంలోనే నరసింహ స్వామి ప్రశాంత రూపంలో ఇక్కడ కొలువై ఉన్నాడు. ఇక్కడి విగ్రహం 10 అంగుళాల పొడవు ఉంటుంది. ఈయన్ని దర్శించుకుంటే కష్టాలు తొలగిపోతాయని నమ్ముతారు. కాలక్రమేణా నరసింహుని ఎడమ చేయి అరిగిపోతోంది. దీన్ని రుద్దడం వల్ల ప్రపంచంలోని పాపాలు తొలగిపోతాయని చెపుతారు. ఈ ఆలయం నరసింహ స్వామి కరుణకు ప్రతిరూపంగా నిలుస్తుంది.జోషిమఠ్‌లో గంధ మదన్ పర్వతంపై నరసింహ స్వామి ఆలయం ఉంది. ప్రపంచంలోనే నరసింహ స్వామి ప్రశాంత రూపంలో ఇక్కడ కొలువై ఉన్నాడు. ఇక్కడి విగ్రహం 10 అంగుళాల పొడవు ఉంటుంది. ఈయన్ని దర్శించుకుంటే కష్టాలు తొలగిపోతాయని నమ్ముతారు. కాలక్రమేణా నరసింహుని ఎడమ చేయి అరిగిపోతోంది. దీన్ని రుద్దడం వల్ల ప్రపంచంలోని పాపాలు తొలగిపోతాయని చెపుతారు. ఈ ఆలయం నరసింహ స్వామి కరుణకు ప్రతిరూపంగా నిలుస్తుంది.జోషిమఠ్‌లో నరసింహ ఆలయ సమీపంలో నవదుర్గ ఆలయం ఉంది. ఇక్కడ దుర్గాదేవి తొమ్మిది రూపాల విగ్రహం ఒకే శిలపై చెక్కబడి ఉంది. శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయనీ, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధదాత్రి అనే రూపాల్లో అమ్మవారు ఇక్కడ పూజలందుకుంటారు. నవరాత్రులప్పుడు ఇక్కడ భక్తులు ఎక్కువగా వస్తారు. ఈ ఆలయం దుర్గాదేవి శౌర్యానికి చిహ్నంగా నిలుస్తుంది.జోషిమఠ్‌లో నరసింహ ఆలయ సమీపంలో నవదుర్గ ఆలయం ఉంది. ఇక్కడ దుర్గాదేవి తొమ్మిది రూపాల విగ్రహం ఒకే శిలపై చెక్కబడి ఉంది. శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయనీ, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధదాత్రి అనే రూపాల్లో అమ్మవారు ఇక్కడ పూజలందుకుంటారు. నవరాత్రులప్పుడు ఇక్కడ భక్తులు ఎక్కువగా వస్తారు. ఈ ఆలయం దుర్గాదేవి శౌర్యానికి చిహ్నంగా నిలుస్తుంది.కర్ణ ప్రయాగలో అలకనంద, పిండార్ నదుల సంగమం దగ్గర ఉమా దేవి ఆలయం ఉంది. దీన్ని ఉమాశంకరి అని కూడా పిలుస్తారు. ఇక్కడ కాత్యాయని రూపంలో అమ్మవారిని పూజిస్తారు. శివుడిని భర్తగా పొందడానికి అమ్మవారు ఇక్కడ తపస్సు చేసిందని చెపుతారు. ఈ ఆలయం అమ్మవారి భక్తికి నిదర్శనంగా నిలుస్తుంది.

కర్ణ ప్రయాగలో అలకనంద, పిండార్ నదుల సంగమం దగ్గర ఉమా దేవి ఆలయం ఉంది. దీన్ని ఉమాశంకరి అని కూడా పిలుస్తారు. ఇక్కడ కాత్యాయని రూపంలో అమ్మవారిని పూజిస్తారు. శివుడిని భర్తగా పొందడానికి అమ్మవారు ఇక్కడ తపస్సు చేసిందని చెపుతారు. ఈ ఆలయం అమ్మవారి భక్తికి నిదర్శనంగా నిలుస్తుంది. గోపేశ్వర్‌లో ఉన్న గోపీనాథ్ ఆలయం శివునికి అంకితం చేయబడింది. ఉత్తరాఖండ్‌లో ఇది చాలా ఎత్తైన, పెద్ద దేవాలయం. దీనిని ఎనిమిదవ శతాబ్దంలో నిర్మించారు. ఇక్కడి శిల్పాలు చూపరులను ఆకట్టుకుంటాయి. గోపీనాథ్ ఆలయంలో 30 అడుగుల గర్భగుడి ఉంది. కత్యూరి పాలకులు ఈ ఆలయాన్ని కట్టించారని అంటారు. ఈ ఆలయం శివుని శక్తికి ప్రతీకగా నిలుస్తుంది.

గోపేశ్వర్‌లో ఉన్న గోపీనాథ్ ఆలయం శివునికి అంకితం చేయబడింది. ఉత్తరాఖండ్‌లో ఇది చాలా ఎత్తైన, పెద్ద దేవాలయం. దీనిని ఎనిమిదవ శతాబ్దంలో నిర్మించారు. ఇక్కడి శిల్పాలు చూపరులను ఆకట్టుకుంటాయి. గోపీనాథ్ ఆలయంలో 30 అడుగుల గర్భగుడి ఉంది. కత్యూరి పాలకులు ఈ ఆలయాన్ని కట్టించారని అంటారు. ఈ ఆలయం శివుని శక్తికి ప్రతీకగా నిలుస్తుంది.జోషిమఠ్ నుండి తపోవనం మీదుగా 21 కిలోమీటర్ల దూరంలో భవిష్య బద్రి ఆలయం ఉంది. అగస్త్య మహర్షి ఇక్కడ తపస్సు చేసారని చెబుతారు. సనత్ కుమార్ సంహిత ప్రకారం భవిష్యత్తులో బద్రీనాథుడు ఇక్కడే దర్శనం ఇస్తాడని చెపుతారు. ఆది శంకరాచార్యులు ఈ ఆలయాన్ని స్థాపించారు. ఇక్కడ నరసింహ విగ్రహం ప్రతిష్టించబడింది. విష్ణు ప్రయాగ సమీపంలోని జై, విజయ్ పర్వతాలు భవిష్యత్తులో కూలిపోతాయని అప్పుడు బద్రీనాథుడు ఇక్కడ కొలువుదీరుతాడని చెపుతారు. అందుకే దీనికి భవిష్యబద్రి అని పేరు వచ్చింది. ఈ ఆలయం భవిష్యత్తును సూచిస్తుందని భక్తులు నమ్ముతారు.జోషిమఠ్ నుండి తపోవనం మీదుగా 21 కిలోమీటర్ల దూరంలో భవిష్య బద్రి ఆలయం ఉంది. అగస్త్య మహర్షి ఇక్కడ తపస్సు చేసారని చెబుతారు. సనత్ కుమార్ సంహిత ప్రకారం భవిష్యత్తులో బద్రీనాథుడు ఇక్కడే దర్శనం ఇస్తాడని చెపుతారు. ఆది శంకరాచార్యులు ఈ ఆలయాన్ని స్థాపించారు.






# పాలల్లో ఈ పొడి కలిపి తాగారంటే కీళ్ల నొప్పులు పరార్..



మునగ ఆకుల పొడిలో అనేక ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది వివిధ ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి ఉపయోగించబడుతుంది. మునగ పొడిని పాలలో కలిపి తాగడం వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయంటున్నారు ఆ రోగ్య నిపుణులు. ఇది ఎముకలను బలపరుస్తుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది డయాబెటిస్ రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.. మునక్కాయలతో చేసిన వంటకాలు చాలా రుచిగా ఉంటాయి. అదేవిధంగా, వాటి ఆకులను కూడా వివిధ వంటకాలు చేయడానికి ఉపయోగిస్తారు. మునగ ఆకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. కానీ మునగ ఆకు పొడిని పలు ఆరోగ్య ఆరోగ్య సమస్యల నివారణకు ఉపయోగి స్తారని మీకు తెలుసా? అవును.. ఆయుర్వేదంలో మునగ పొడిలో అనేక ఔషధ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగించబడుతుంది. ఇందులో ప్రోటీన్, ఐరన్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. అదనంగా ఇందులో ఫైబర్, విటమిన్లు కూడా పుష్కలంగా ఉంటాయి. మునగ పొడి కలిపిన పాలు తాగడం వల్ల పలు సమస్యలకు చక్కని ఉపశమనం లభిస్తుంది.చాలా మంది మునక్కాయలు తినడానికి ఇష్టపడతారు. మరికొందరు దాని ఆకులను ఉపయోగించి వివిధ రకాల వంటకాలను తయారు చేస్తారు. కొంతమంది మునగ ఆకులతో తయారు చేసిన పొడిని తినడానికి ఇష్టపడతారు. ఎందుకంటే అవి జీవక్రియను పెంచడం, జీర్ణవ్యవస్థకు మేలు చేయడం వంటి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుంది. ముఖ్యంగా మునగ పొడిని పాలల్లో కలిపి తాగడం వల్ల ఎముకలు బలపడతాయి. ఇందులో కాల్షియం, మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటాయి. పాలు, మునగ పొడి కలిపి తాగడం వల్ల ఎముకలు బలపడతాయి.

ప్రతి సాయంత్రం టీకి బదులుగా పాలలో మునగ పొడి కలిపి తాగడం వల్ల ఎముకలు, కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.అలాగే మీరు బరువు తగ్గాలని చూస్తున్నట్లయితే, మునగ పొడిని తినవచ్చు. ఈ పొడిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బరువు తగ్గడానికి ఈ పొడిని రోజూ పాలతో కలిపి తాగవచ్చు. అలాగే మీరు డయాబెటిస్‌తో బాధపడుతుంటే, మునగ పొడిని తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పొడి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ పొడిని ప్రతి ఉదయం లేదా సాయంత్రం పాలతో కలిపి తినాలి. లేదంటే గోరువెచ్చని నీటితో కలిపి కూడా తాగవచ్చు. రోగనిరోధక శక్తిని పెంచడానికి మునగ పొడిని ఆహారంలో జోడించవచ్చు. ఎందుకంటే ఇందులో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పొడిని తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి బలపడుతుంది.

# నకిలీ లోన్ యాప్‌లతో పెరుగుతున్న మోసాలు..



పెరిగిన టెక్నాలజీతో ప్రతి పనీ సులభంగా, వేగంగా జరుగుతోంది. ముఖ్యంగా బ్యాంకింగ్ కార్యకలాపాలు శరవేగంగా చేసుకోగలుగుతున్నాం. డిజిటల్ విప్లవంలో భాగంగా డిజిటల్ లెండింగ్ ప్లాట్ ఫాంల ఆవిర్భావం గణనీయంగా పెరిగింది. వీటిని ఉపయోగించి వ్యక్తిగత రుణాలను మొబైల్ ద్వారా కొన్ని నిమిషాల్లో పొందే అవకాశం కలిగింది. అలాగే బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్బీఎఫ్సీ) వివిధ రకాల రుణాలను అందజేస్తున్నాయి. భారీగా పెరిగిన ఇన్ స్టంట్ లోన్ యాప్ లలో ఏది నిజమో, ఏది అబద్ధమో తెలుసుకోవడం కష్టంగా మారింది. అయితే కొన్ని అంశాలను జాగ్రత్తగా గమనిస్తే ఫేక్ యాప్ లకు దూరంగా ఉండవచ్చు. సైబర్ నేరగాళ్లు అనేక నకిలీ యాప్ ల ద్వారా రుణాల పేరుతో ఆకర్షిస్తున్నారు. నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ప్రకటనలు, ఫోన్ కాల్స్ ద్వారా సంప్రదింపులు జరుపుతున్నారు త్వరిత ఆమోదం, తక్కువ వడ్డీ రేట్ల పేరుతో వల వేస్తున్నారు. రుణం ఆమోదం కోసం ముందుగా కొంత చెల్లించాలని చెప్పి, డబ్బులు దోచుకుంటున్నారు. లేకపోతే వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలిస్తున్నారు. నకిలీ రుణాల పేరుతో వల వేస్తున్న సైబర్ నేరగాళ్ల నుంచి రక్షణ కోసం కొన్ని విషయాలను గమనించాలి. తద్వారా అప్రమత్తంగా ఉండటానికి అవకాశం కలుగుతుంది.

# ప్రతి రోజూ యాలకులు తింటే మీ శరీరంలో కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు




యాలకులు కేవలం రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇది మన ఆహారంలో ప్రాధాన్యత కలిగిన మసాలా దినుసుగా ఉపయోగించబడుతుంది. ముఖ్యంగా రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో యాలకులు కీలక పాత్ర పోషిస్తాయి. ఇందులో ఉండే ఔషధ గుణాలు మెటబాలిజాన్ని మెరుగుపరిచి, ఇన్సులిన్ ప్రభావాన్ని పెంచుతాయి. యాలకులలో ఉండే ఔషధ గుణాలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ముఖ్యంగా రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఇది చాలా సహాయకారి. రోజూ యాలకులను తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉండటమే కాకుండా జీర్ణక్రియ మెరుగుపడటానికి కూడా తోడ్పడుతుంది.యాలకుల్లో మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు గుండె ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు, రక్త ప్రసరణను మెరుగుపరచడం, టాక్సిన్స్‌ను శరీరం నుంచి తొలగించడం, శక్తిని పెంచడం వంటి పనులను చేస్తాయి. యాలకులలోని యాంటీ ఆక్సిడెంట్స్ ఇన్సులిన్ ఉత్పత్తిని సమర్థవంతంగా నిర్వహించేలా చేస్తాయి.యాలకుల్లో ఉండే ఫైటోకెమికల్స్ శరీర జీవక్రియను మెరుగుపరుస్తాయి. దీనివల్ల శరీరంలో ఇన్సులిన్ ప్రభావం బాగా ఉంటుంది. యాలకులు తినడం వల్ల కార్బోహైడ్రేట్లు త్వరగా శక్తిగా మారుతాయి. ఫలితంగా రక్తంలో షుగర్ స్థాయిలు క్రమబద్ధంగా ఉంటాయి.

**ఎలా తీసుకోవాలి..? :** రోజూ ఉదయం ఒకటి లేదా రెండు యాలకులను నమిలి తింటే రక్తంలో షుగర్ స్థాయిలు సమతుల్యం అవుతాయి.

రాత్రిపూట గ్లాసు నీటిలో రెండు లేదా మూడు యాలకులను నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగితే శరీరానికి డీటాక్సిఫికేషన్ అవుతుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి.

ఎండిన యాలకులను పొడిగా తయారు చేసి రోజూ గోరువెచ్చని నీటి లేదా పాలలో కలిపి తాగడం ద్వారా షుగర్ నియంత్రణకు సహాయపడుతుంది.యాలకులు, దాల్చిన చెక్కను సమానంగా గ్రైండ్ చేసి అందులో తేనె కలిపి తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రించబడతాయి




# విశ్వంభర సినిమాలో ఊహించని గెస్ట్‌లు..



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం విశ్వంభర సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. బింబిసార సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న దర్శకుడు వశిష్ఠ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. సోషియో ఫాంటసీ కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఈ సినిమాను భారీ విజువల్ వండర్ గ తెరకెక్కిస్తున్నాడు వశిష్ఠ. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్ సినిమా పై భారీ అంచనాలను క్రియేట్ చేసింది. అలాగే ఆమధ్య విడుదల చేసిన గ్లింప్స్ సినిమా పై ఆసక్తిని రెట్టింపు చేసింది. కాగా ఈ సినిమా షూటింగ్ ఎప్పటి నుంచో జరుగుతుంది. ఈ మూవీ నుంచి సాలిడ్ అప్డేట్ కోసం చాలా కాలంగా మెగా అభిమానులు ఎదురుచూస్తున్నారు. పెద్దగా అప్డేట్స్ రాకపోవడంతో ఫ్యాన్స్ కాస్త నిరాశ వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇప్పుడు విశ్వంభ నుంచి ఓ లీక్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో మెగా హీరో, మెగా హీరోయిన్ కూడా కనిపించనున్నారని టాక్ వినిపిస్తుంది. విశ్వంభర సినిమాలో మెగా బావ మరదళ్లు సాయి ధరమ్ తేజ్, నిహారిక గెస్ట్ రోల్స్ లో కనిపించనున్నారని సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తుంది. నిహారిక గతంలో చిరు సైరా సినిమాలో చిన్న పాత్ర చేసింది. అలాగే తేజ్ ఇప్పటివరకు మెగాస్టార్ తో కలిసి నటించలేదు. ఈ ఇద్దరూ ఇప్పుడు విశ్వంభర సినిమాలో గెస్ట్ రోల్స్ లో కనిపించనున్నారని టాక్ వినిపిస్తుంది. దీని పై క్లారిటీ రావాల్సి ఉంది. ఇక విశ్వంభర సినిమాను దర్శకుడు జగదేకవీరుడు అతిలోక సుందరి సినిమా రేంజ్ లో తెరకెక్కిస్తున్నాడు. అప్పట్లో ఆ సినిమా చూసి అభిమానులు ఎంత థ్రిల్ అయ్యారో ఇప్పుడు విశ్వంభర సినిమాకు కూడా అదే ఫీలింగ్ కలిగేలా ప్లాన్ చేస్తున్నాడు. ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇందుకోసం హాలీవుడ్ టెక్నీషన్స్ ను రంగంలోకి దింపారు. త్రిష హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలో మరికొంతమంది భామలు కూడా కనిపించనున్నారట. అలాగే ఈ సినిమా ఏప్రిల్ లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.




# బాక్సాఫీస్ రేస్.. టాప్ 4లో తండేల్



సినిమా విడుదలైన తొలిరోజు నుంచే సాలీడ్ రికార్డులు నెలకొల్పుతున్న తండేల్, రెండో వారం కూడా అదే ఊపును కొనసాగిస్తూ టిక్కెట్ కౌంటర్ల దగ్గర అద్భుతమైన వసూళ్లు రాబడుతోంది. ఇప్పటికే 100 కోట్ల క్లబ్ లో చేరినట్లు తెలుస్తోంది. నాగచైతన్య కెరీర్ లోనే ఇప్పటివరకు ఇదే హయ్యెస్ట్ నెంబర్. ఇక కొత్త సినిమాలు పెద్దగా ప్రభావం చూపించలేకపోయినా, పోటీని తట్టుకుని దూసుకుపోతోంది. మాస్ ప్రేక్షకులు ఈ సినిమాను ఏ రేంజ్‌లో ఆదరిస్తున్నారో వసూళ్లు చెబుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా భారీ వసూళ్లు సాధించడం విశేషం. హనుమాన్ తర్వాత టాలీవుడ్ మిడ్ రేంజ్ సినిమాల్లో ఇలా స్టడీగా కలెక్షన్లు కొనసాగించిన సినిమా అరుదుగానే ఉంటుంది. తండేల్ మాత్రం రోజురోజుకూ మరింత స్ట్రాంగ్‌గా బాక్సాఫీస్‌ను దున్నేస్తోంది. ముఖ్యంగా రెండో శనివారం మరింత ఊపందుకుని అన్ని చోట్లా మంచి కలెక్షన్లు రాబట్టింది. ఇప్పటికే 9వ రోజు ఏకంగా 2.04 కోట్ల రేంజ్ షేర్ అందుకుని మరోసారి టాప్ 4 లిస్టులోకి ఎంటర్ అయింది. మొదటి వారంలో ఏదీ ఊహించని రీతిలో దూసుకెళ్లిన తండేల్, రెండో మరింత స్టడీగా రన్ అవుతూ గట్టి హిట్‌గా నిలుస్తోంది. ఈ ఆదివారం మరింత బలంగా ఉండే అవకాశం ఉంది.

# ఎమోషనల్ డైరెక్టర్ తో మాస్ రాజా

టాలీవుడ్‌లో మాస్ హీరో అంటే అందరికీ గుర్తుకు వచ్చేది రవితేజ పేరు. కెరీర్ ప్రారంభంలో సహాయక పాత్రలు, సైడ్ రోల్స్ చేసిన రవితేజ, కష్టపడి టాప్ హీరోగా నిలిచాడు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తూ, నటుడిగా సొంత గుర్తింపు తెచ్చుకున్న ఆయన, ఇప్పటికీ అదే ఎనర్జీతో ముందుకెళ్తూనే ఉన్నారు. కొంతమంది హీరోలకు యాంటీ ఫ్యాన్స్ ఉన్నా, రవితేజకు అలాంటి విభేదాలు తక్కువ. మాస్ మహారాజా సినిమాలంటే థియేటర్లలో ఊర మాస్ ఎంటర్టైన్మెంట్ అనేది ప్రేక్షకుల మైండ్‌సెట్. ఇప్పుడు రవితేజ తన కెరీర్‌లో మరో కీలక దశలో ఉన్నాడు. సినిమాల హిట్టు ఫ్లాపులతో సంబంధం లేకుండా రవితేజ ఎప్పుడూ సినిమాల మీద ఫోకస్ పెడుతూనే ఉంటాడు. ఇక రీసెంట్ గా కొన్ని వరుస అపజయాలు ఎదురైన విషయం తెలిసిందే. చివరగా ధమాకా సినిమా భారీ విజయాన్ని సాధించింది. ఆ సినిమాతో దాదాపు 100 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి, రవితేజ మళ్లీ తన మాస్ పవర్‌ను ప్రూవ్ చేసుకున్నాడు. కానీ అదే సమయంలో వచ్చిన టైగర్ నాగేశ్వరరావు అనుకున్న రేంజ్‌లో సక్సెస్ కాలేదు. అలాగే హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ కూడా ఆశించిన రీతిలో నిలబడలేదు. అయితే రవితేజ మాత్రం వెనుకడగా వేయకుండా వరుసగా సినిమాలు లైన్‌లో పెడుతున్నాడు. ప్రస్తుతం ఆయన మాస్ జాతర అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇదిలా ఉంటే, ఇప్పుడు రవితేజ రెండు కొత్త ప్రాజెక్ట్స్‌ను అంగీకరించినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్. ఎటూ తేల్చుకోలేకపోతున్న వెంకీ నేను శైలజా, ఉన్నది ఒకటే జిందగీ, చిత్రలహరి వంటి ఎమోషనల్ డ్రామాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు కిషోర్ తిరుమల ఇటీవల రవితేజకు ఓ కథ చెప్పినట్లు సమాచారం. కథ నచ్చడంతో రవితేజ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు, మ్యాడ్ సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన కళ్యాణ్ శంకర్ కూడా రవితేజకు ఓ స్టోరీ నరేట్ చేశారని, ఆ కథ కూడా హీరోను బాగా ఆకట్టుకుందట. ఆ ఇప్పుడు ఈ రెండు కథల్లో ముందుగా కిషోర్ కథ సెట్స్‌పైకి వెళ్తుందని తెలుస్తోంది. ఎమోషనల్ డ్రామాగా ఉండే ఈ కథ విషయంలో మాస్ రాజా చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక కల్యాణ్ కథపై మరోసారి చర్చలు జరిపిన తరువాత నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మొత్తానికి రవితేజ మళ్లీ ఫుల్ ఫామ్‌లోకి రావడానికి ప్లాన్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది.



# మళ్లీ 15 ఏళ్లకు తెలుగు దర్శకుడితో సూర్య



తమిళ స్టార్ హీరో సూర్య ఎప్పటినుంచో తెలుగు ప్రేక్షకులకు దగ్గరగా ఉన్న హీరో. ఎలాంటి సినిమా చేసినా కూడా డబ్బింగ్ రూపంలో తెలుగులో మంచి ఆదరణ పొందాయి. ఇక సూర్య చాలా కాలంగా స్ట్రైట్ తెలుగు సినిమా చేయాలని చూస్తున్నాడు. తెలుగు దర్శకులు కూడా అతనితో సినిమా చేయాలని చాలా సార్లు కలిశారు. మధ్యలో బోయపాటి, త్రివిక్రమ్ లాంటి వారితో చర్చలు జరిపినప్పటికి పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇక బాహుబలిలో రాజమౌళి కట్టప్ప కోసం అడగ్గా ఒప్పుకోలేదు. కానీ సూర్య ఇప్పటి వరకు కేవలం ఒక్క స్ట్రైట్ తెలుగు ఫిల్మ్ మాత్రమే చేశాడు. అది రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన రక్త చరిత్ర 2 (2010). దాదాపు 15 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ ఓ డైరెక్ట్ తెలుగు ప్రాజెక్ట్ కోసం సూర్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈసారి సూర్య తెలుగులో సినిమా చేయబోయేది యువ దర్శకుడు వెంకీ అట్లూరితో. వెంకీ ఇటీవల లక్కీ భాస్కర్ వంటి భారీ హిట్ అందుకుని, తన కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాడు. అంతకుముందు ధనుష్‌తో చేసిన సార్ కూడా మంచి విజయాన్ని అందుకుంది. వరుస బ్లాక్‌బస్టర్లతో మంచి ఫామ్‌లో ఉన్న వెంకీ అట్లూరి, ఇప్పుడు సూర్యతో స్ట్రైట్ తెలుగు సినిమా చేయబోతున్నాడు. ఈ సినిమా సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మించనున్నారు. మే నెల నుంచి షూటింగ్ మొదలు పెట్టి వచ్చే ఏడాది సమ్మర్ కు విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇకపోతే, సూర్య ప్రస్తుతం వివిధ ప్రాజెక్ట్‌లలో బిజీగా ఉన్నాడు. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో ఓ రెట్రో యాక్షన్ సినిమా చేస్తున్నాడు. అదీ ఈ ఏడాది వేసవిలో విడుదల కానుంది. అలాగే, వెట్రిమారన్ దర్శకత్వంలో వడివాసల్ ప్రాజెక్ట్ కూడా లైన్‌లో ఉంది. వీటికి తోడు, మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ గురించి చర్చలు జరుగుతున్నాయి. 300 ఏళ్ల క్రితం నాటి కథతో ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ ప్రాజెక్ట్ ఫైనల్ అయితే, అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో ఇది తెరకెక్కే అవకాశం ఉంది. సూర్య సినిమాల జోరు చూస్తుంటే, తెలుగులోనూ త్వరలో తన మార్కెట్ మరింత పెంచుకునేలా కనిపిస్తున్నాడు. వెంకీ అట్లూరితో చేసే సినిమా పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్‌గా ఉంటుందని చెబుతున్నారు. అందుకే సూర్య ఈ కాంబినేషన్‌కు ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే, సూర్య మరోవైపు కొత్త కథల్ని వినిపించుకుంటూ మరిన్ని సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వబోతున్నాడని టాక్. తెలుగులో మరో సినిమా చేయాలని చూస్తున్న సూర్య, చందూ మొండేటితో చేసే ప్రాజెక్ట్‌పై త్వరలో క్లారిటీ ఇవ్వొచ్చని ఇండస్ట్రీ వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి.



## మానవసేవయే- మాధవసేవ సందీప్ సూపర్ మార్కెట్ ప్రొప్రైటర్ సతీష్.




మదనపల్లి(విజయ సారథి):మదనపల్లి స్థానిక చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ కోసం దాదాపు ఒక లక్ష 5 వేల రూపాయలు విలువచేసే కిరాణా సరుకులు మరియు నిత్యావసర సామాగ్రి ఆశ్రమ పిల్లల కోసం వితరణ చేశారు. ఈ సందర్భంగా సతీష్ వారి కుమారుడు సందీప్ మాట్లాడుతూ మానవతా విలువలు అడుగంటి పోతున్న ఈ రోజుల్లో మానవ సేవే మాధవసేవగా భావించి దాదాపు 98 మంది పిల్లలు మరియు పదిమంది వృద్ధులను చేరదీసి వారి ఆలనా పాలనా చూసుకుంటూ విద్యా వైద్యం మరియు వసతి చూసుకుంటూన్న చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ దేవాలయం తో సమానమని వారి పారదర్శకమైన సేవలను గుర్తించి మా వంతు సాయంగా ఈ వితరణ చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు యజ్ఞశ్రీ సతీష్, హన్విక, వైష్ణవి,ఉషశ్రీసందీప్ లను చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ కవిత రాణి సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్ బాబు లు వారిని కలిసి శాలువతో సత్కరించి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జ్ఞాపికను అందచేసి మేము చేస్తున్న ఈ మహా యజ్ఞంలో మాకు తోడుగా నీడగా మా వెన్నంటే ఉంటూ మమ్మల్ని ప్రోత్సహిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్న మీ లాంటి దాతలకు చేతులు జోడించి శిరస్సు వంచి నమస్కరిస్తున్నామనిఅన్నారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఆనందన్ వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద వృద్ధాశ్రమ సిబ్బంది మరియు పిల్లలు కోఆర్డినేటర్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయం జడ్పీ హెచ్స్ స్కూల్ హెచ్ఎం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### విద్యార్థులు చేత పని చేయించటం సిగ్గు చేటుఆర్ పి ఎస్ ఎఫ్, ఆర్ యూ ఎస్ ఎఫ్



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం పట్టణంలో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం హంపయ్య పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది, ఆర్ యూ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల ను బడి లో చేర్పించాలిని ,రాష్టంలో ప్రతి ఒక్క విద్యార్థి చదుకోవాలి అని ఎన్నో ప్రయత్నలు చేస్తుంటే మంత్రాలయం జడ్పీ హెచ్స్ పాఠశాలలో ప్రభుత్వనికి విరుద్ధంగా హెచ్ ఏం హంపయ్య మాత్రం విద్యార్థుల చేత టీ లు, కాఫీ లు, మరియు బాలికల చేత కడవలా తో నీళు తెప్పించుకుంటున్నారు అని పాఠశాలలో బాలికల చేత చీపురు పట్టించి పాఠశాల ఆవరణంలో శుభ్రం చేపిస్తున్నారు, తల్లితండ్రులు ఏమో తమా పిల్లలు చదుకోవాలిని పాఠశాలకీ పంపిస్తే ఇక్కడే హెచ్ ఏం మాత్రం సొంత పనులు కోసం విద్యార్థుల ను బాల కార్మికులు చేస్తున్నారు ,మరి ఇంత జరుగుతుంటే ఏం ఈ ఓ లు ఎం చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికి అయినా హెచ్ ఏం హంపయ్య ను సస్పెండ్ చేసి అయిన పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టర్ కి ఫిర్యాదు చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు పవన్, మనోహర్, బాబు తదితరులు పాల్గొన్నారు

## ఏపీరాష్ట్ర మాల కార్పొరేషన్ ఛైర్మన్ ను కలిసిన చింత సురేష్ బాబు

కర్నూలు(విజయ సారథి):జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్ ని ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాల సంక్షేమ సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ గా నియమించింది. ఆయన కర్నూలుకు విచ్చేసిన సందర్భంగా స్థానిక బిర్లా గేట్ సమీపాన అతిధి హోటల్ లోని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు ఆయనను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకర్లకు ప్రతి మూడు నెలలకు కేటాయించిన లక్ష్యాలను 100% పూర్తి చేయాలి

### లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహించరాదు: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

### రైతులకు విరివిగా పంట రుణాలు అందించండి: అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



అనంతపురం(విజయ సారథి):కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకర్లకు ప్రతి మూడు నెలలకు కేటాయించిన రుణ మంజూరు లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి , ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ లో ఉన్న డి.పి.ఆర్.సి భవనంలో మంగళవారం నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశంలో అనంతపురం ఎంపి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.×జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకర్లకు ప్రతి మూడు నెలలకు కేటాయించిన రుణమంజూరు లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలన్నారు. లక్ష్యసాధనలో బ్యాంకర్లు నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రస్తుతం సాధించిన లక్ష్యాలతో పాటు రానున్న మూడు నెలల్లో సాధించాల్సిన లక్ష్యాలకు సంబంధించి కూడా వివరాలను నివేదికలో పొందుపరచాలని ఎల్ డి ఎం కు కలెక్టర్ సూచించారు. జిల్లాలో 34 బ్యాంకులకు సంబంధించి 290 బ్రాంచీలు కలిగి ఉందన్నారు. 51 గ్రామాల్లో ఆర్ ఓ ప్లాంట్ల కోసం బ్యాంకులకు ప్రత్యేకంగా లేఖలు రాసి అవి ఏర్పాటయ్యేలా చూడాలని ఎల్డిఎం నుఆదేశించారు. ఆర్థిక అక్షరాస్యత,స్వయం ఉపాధి శిక్షణలో పాల్గొంటున్నవారికి శిక్షణ పూర్తయ్యాక సర్టిఫికెట్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాండప్ ఇండియా పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ నాటికి 39.34 శాతం మాత్రమే రుణాలు ఇవ్వడం జరిగిందని, కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులకు ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. ఆయా పథకాల లక్ష్యాలను చేరుకునేందుకు వెనుకబడుతున్న బ్యాంకర్లతో నిత్యం సమీక్ష నిర్వహించాలని ఎల్డీఎం, జిల్లా అధికారులను ఆదేశించారు. విద్యా రుణాలకు సంబంధించి యూకో బ్యాంక్ 109 మందికి రుణాలకు గాను కేవలం ముగ్గురికి మాత్రమే అందించారని, ఈ రుణాలను పొందేందుకు ఒక ప్రత్యేక క్యాంపైను ఏర్పాటు చేసి వంద శాతం విద్యారుణాలను అందించాలని ఆదేశించారు.వివిధ బ్యాంకుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి అన్ క్లెయిమ్డ్ డిపాజిట్ లను క్లెయిమ్ చేసుకునేందుకుగాను సంబంధిత శాఖలకు సంబంధించిన అధికృత అధికారి యొక్క వివరాలు తనకు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎల్డీఎంకు సూచించారు. అర్హత గల పశుసంవర్ధక మరియు మత్స శాఖలకు చెందిన రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని,ఇందుకు సంబంధించి కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయాల్సిందిగా ఎల్డీఎం ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి బ్యాంకు లింకేజీల కోసం లక్ష్యాలను ప్రభుత్వం కేటాయించిందని ఆ కేటాయింపులు పొందిన బ్యాంకులన్నీ కూడా నిర్దేశిత గడువులోపు లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలన్నారు. వివిధ పథకాలకు చెందిన లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న వారికి నోటీసులను జారీ చేస్తున్నామని రాబోయే సమావేశంలో వారికి కేటాయించిన లక్ష్యాలను సాధించకపోతే సంబంధిత శాఖల ఉన్నతాధికారు లకు లేఖల ద్వారా బ్యాంకర్ల యొక్క పనితీరు బాగోలేదని తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్ బ్యాంకర్లకు హెచ్చరించారు.రైతులకు విరివిగా పంట రుణాలు అందించండి: అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణఅనంతపురం ఎంపీ అంబికాలక్ష్మీనారాయణ మాట్లాడుతూ, జిల్లాలోని రైతుల శ్రేయస్సు కోసం బ్యాంకుల పని చేయాలని, వారికి విరివిగా పంట రుణాలను అందించి తోడ్పాటు ఇవ్వాలని సూచించారు. సామాజిక బాధ్యత క్రింద జిల్లాలోని 51 గ్రామాల్లో ఒక మినరల్ ప్లాంట్ చొప్పున ఏర్పాటు చేయాలని జిల్లాలోని బ్యాంకర్లను కోరడం జరిగిందని, ఇందుకు ప్రతి బ్యాంకర్ ముందుకు వచ్చి ఆర్ ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల కోసం ఒక మినీ బస్సును కూడా అందించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు.ఈ సమావేశంలో ఎల్.డి.ఎం నర్సింగ్ రావు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, జిల్లా పరిశ్రమల శాఖ జెడ్ఎం శ్రీధర్, ఫిషరీష్ డిడి శ్రీనివాసనాయక్, మెప్మా పిడి విశ్వజ్యోతి, చేనేత,జౌళిశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి,వివిధ బ్యాంక్ సీఈఓలు, మేనేజర్లు, బ్యాంకర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 20 సూత్రాల అమలు పటిష్టంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### జిల్లాలో 20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ తో కలిసి అధికారులతో సమీక్ష

### వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలను అభిగమించాలి




కడప(విజయ సారథి):వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా.జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమాలను అత్యంత పటిష్టంగా నిర్వహించాలని.జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు నంద్యాల వరదరాజుల రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, సి. ఆదినారాయణ రెడ్డి లతో కలిసి జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమం అమలుపై వివిధ శాఖల అధికారులతో.20 సూత్రాల కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలలో జిల్లలో జరిగిన పురోగతిపై సమీక్షించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ సమీక్షలో.వికసిత భారత్, స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఏ2047 లక్ష్య సాధనలో చేపడుతున్న కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా జిల్లాలో ప్రధానంగా చేపడుతున్న.10 అంశాలైన 1. జిరో పావర్టీ, 2. ఎంప్లాయిమెంట్, 3. స్కిల్ ఢ హ్యూమన్ రిసోర్స్ డెవెలప్మెంట్, 4. వాటర్ సెక్యూరిటీ, 5. వ్యవసాయం - అధునాతన సాంకేతికత, 6. గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, 7. కాస్ట్ ఆప్టిమైజెషన్, 8. ప్రొడక్ట్ పర్ఫెక్షన్, 9. స్వచ్ఛ ఆంధ్ర, 10. డీప్ టెక్ - ఆల్ వాక్స్ ఆఫ్ లైఫ్.అంశాలపై సమీక్షించడం జరిగిందన్నారు. అంతేకాకుండా.ఉపాధి హామీ, జల్ జీవన్ మిషన్, అమృత్ పథకం, పీఎం ఆవాస్ యోజన, టీడ్కో గృహాలు, పీఎం సూర్య ఘర్ పథకం, పీఎం కుసుమ్ వ్యవసాయానికి విద్యుత్ అందించే పథకం, అలాగే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న యూరియా సబ్సిడీ అలాగే జాతీయ ఆహార భద్రత పథకం, గరీబ్ కళ్యాణ అన్న యోజన తదితర అంశాలపై చైర్మన్ సమగ్రంగా సమీక్షించారన్నారు.కాగా.జిల్లాలో ప్రధానంగా వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యాన పంటల సాగుకు జిల్లాలో అపారమైన వనరులు పుష్కలంగా ఉన్నాయని. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా గత ఐదేళ్లలో చేపట్టిన పనులకు గాను.సిమెంట్ కొనుగోలుపై పక్కాగా సోషల్ ఆడిట్ నిర్వహించాలని.చైర్మన్ తెలిపారన్నారు.తాజాగా ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా. ఆర్థిక పరిపుష్టి, నైపుణ్య అభివృద్ధి అనే అంశాల్లో. ఫిబ్రవరి 2024 వరకు ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గాను.జిల్లాకు రూ. 3 కోట్ల నగదు పురస్కారాన్ని నీతీ ఆయోగ్ ప్రకటించిందన్నారు. దేశవ్యాప్తంగా 112 ఆకాంక్షిత జిల్లాల్లోని 36 జిల్లాలకు ఈ అత్యుత్తమ పురస్కారాన్ని నీతీ ఆయోగ్ ప్రకటించగా. అందులో వైఎస్ఆర్ జిల్లా కూడా ఒకటిగా పురస్కారాన్ని అందుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు.గతంలో కూడా.. "జలశక్తి అభియాన్ - క్యాచ్ ది రైన్ : 2022" అమలులో భాగంగా.. జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల పురోగతి ఫలితంగా.జిల్లాలో విస్తృతంగా వాన నీటిని ఒడిసి పట్టడం ద్వారా భూగర్భ జలాల శాతం ఆశించిన స్థాయికంటే అధిక అందుకోగలిగామన్నారు. జిల్లా అటవీశాఖ, నీటి యాజమాన్య సంస్థ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న టీమ్ వర్క్ సత్ఫాలితలను అందిస్తోందన్నారు.2018లో "నీతీ ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కొన్ని ఆకాంక్ష జిల్లాలను ఎంపిక చేసిందన్నారు. మన రాష్ట్రంలో వైఎస్ఆర్ జిల్లా, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో సామాజిక స్థాయిని.. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడం జరిగిందన్నారు. జలశక్తి అభియాన్ నిర్వహణలో 2020కి గాను. జాతీయ స్థాయిలో మన జిల్లాకు ద్వితీయ దక్కిందని, అంతేకాకుండా.2018లో జాతీయ మొదటి వాటర్ అవార్డుల్లో మొదటి స్థానం దక్కగా, 2019లో కూడా. సౌత్ జోన్ విభాగంలో మొదటి స్థానం దక్కిందని గుర్తు చేశారు. అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం జిల్లా స్థాయిలో సబ్ కమిటీల పర్యవేక్షణ సాగుతోందన్నారు. ఆకాంక్ష జిల్లా ఆశయ సాధన లక్ష్యాలను సంతృప్త స్థాయిలో.సాధించేందుకు నిరంతరం జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయిలో కృషి చేస్తోందని వివరించారు.అన్ని అంశాల్లో కూడా. జాతీయ స్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో ముందుకు సాగుతోందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ, రాష్ట్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా వినూత్న వ్యూహాలతో చురుకైన పాలన సాగించడం వల్ల నిర్ణీత కాలంలోనే ఆకాంక్షిత జిల్లా లక్ష్య సాధన మరింత సులువుగా మారనుందన్నారు.ప్రొద్దుటూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ.వ్యవసాయ పంటలకు విపరీతమైన పురుగుల మందులు వాడుతున్నారని.ఆహారం విషపూరితం కాకుండా.20 సూత్రాల అమలులో నూతన విధానాలను అమలు చేయాలని కోరారు.అలాగే టిడ్కో గృహ సముదాయాలను.కొందరు కూలదోసి.అందుకు సంబంధించిన సిమెంట్ స్టాకును కుడా దోచుకొన్నారని దానిపై విచారణ చేపట్టాలన్నారు.మైదుకూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ.కాంక్రీట్ రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని. మరమ్మతులు చేపట్టాలని కోరారు. అధికారులు. ప్రజాప్రతినిధుల ఫోన్ కాల్స్ కు వెంటనే స్పందిస్తే.ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారం తోపాటు.ప్రభుత్వానికి మంచి పేరు కూడా వస్తుందన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే మాట్లాడుతూ.జిల్లా ఆర్థిక అభివృద్ధిలో పరిశ్రమలు, పర్యాటకం ప్రధాన భూమిక పోషించనున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు, సహాయ సహకారాలను అందిపుచ్చుకుని అధికారులు చక్కటి ప్రణాళికలతో ముందుకెళ్లాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ కు విశేష స్పందన

శ్రీకాకుళం(విజయ సారథి):ప్రజా సమస్యల పరిష్కార వేదికగా కొనసాగుతున్న ప్రజా దర్బారుకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. శ్రీకాకుళం నియోజకవర్గంలోని శ్రీకాకుళం పట్టణం ,గార, శ్రీకాకుళం రూరల్ మండలానికి చెందిన ప్రజలు తమ సమస్యలను విన్నవించుకునేందుకు శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ వద్ద ప్రజల బారులుతీరారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలు పరిష్కారానికి ప్రజలు వినత పత్రాలు అందించారు. శాసనసభ్యులు శంకర్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నానని, ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా నేరుగా కలుసుకోవచ్చునని, సంబంధిత అధికారులకు సమస్యను వివరించి పరిష్కార మార్గానికి అవకాశం కల్పిస్తున్నామని



తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వారి సమస్య స్పష్టంగా వివరించవచ్చని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పరమావధిగా పనిచేస్తున్నామని ఇది ప్రజలు వి గమనించాలని తెలిపారు. సమస్యల పరిష్కారం వెంట వెంటనే జరగడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## సామర్లకోట కుమార భీమేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి కి ఘనంగా ఏర్పాట్లు

.కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా సామర్లకోట కుమారభీమేశ్వర దేవస్థానంలో ఈ 2025 సంవత్సరంలో ఈనెల 26వ తేదీ మహాశివ రాత్రి నీ పురస్కరించుకొని ఈ నెల 24వ తేదీ నుండి మార్చి నెల ఒకటో తేదీ వరకు ఆరు రోజులపాటు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో బల్ల నీలకంఠం తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ న స్వామి అమ్మవార్ల కళ్యాణం, 26వ తేదీ బుధవారం మహా శివరాత్రి అదే రోజు రాత్రి 10 గంటలకు లింగోద్భావం, ఈనెల 27 తేదీ సాయంత్రం రెండు గంటల నుండి సామర్లకోట గాంధీ బొమ్మ సెంటర్ నుండి రథోత్సవం, చివరగా మార్చి నెల ఒకటో తేదీన పుష్పోత్సవం జరుగుతాయని ఇవో తెలిపారు. గత సంవత్సరంలో సుమారు 50,000 మంది వరకు భక్తులు దర్శనం చేసుకున్నారని ఈ సంవత్సరం కూడా 60,000 నుండి 70,000 వరకు భక్తులు దర్శనానికి వస్తారని అంచనా వేశామన్నారు. అలాగే దేవస్థానం ఎదురుగా ఉన్న కోనేరులో పాత నీరును తొలగించి బ్లీచింగ్ చెల్లి కొత్తనీరు పెట్టే ఏర్పాటు చేశామని అలాగే దర్శనానికి ఎటువంటి ఆటంకం లేకుండా సుమారు 200 మంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని అలాగే చిన్నపిల్లలకు పాలు ఉచితంగా పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేశామన్నారు. అలాగే దర్శనానికి వచ్చే భక్తులకు భోజన ఏర్పాట్లు చేసామని అన్నారు.

